


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## వైఎస్ఆర్ కడప

సోమవారం 27 అక్టోబర్ 2025

పేజీలు - 08




మొంథాను ఎదుర్కొనేందుకు

## సన్నద్ధంగా ఉండండి!

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్**

- విపత్తు నేపథ్యంలో ఈ నెల 27,28వ తేదీలలో జిల్లాలో భారీ వర్షాలు
- లోతట్టు ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించండి
- పునరావాస కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయండి..
- కంట్రోల్ రూమ్ లు 24x7 పనిచేస్తూ..షిఫ్టుల వారీ గా విధులు

కడప ప్రతినిధి- మేజర్‌న్యూస్:మొంథా తుఫాన్ విపత్తు నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 27,28 వ తేదీలలోభారీ వర్షాలు కురువనున్నాయని తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి సన్నద్ధం గా ఉండాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. ..మిగతా 2పేజీలో

సీమ ప్రాజెక్టులు పూర్తి చేయకుంటే..

## ప్రజా ఉద్యమం



కడప సిటీ, మేజర్‌న్యూస్ : నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపి, ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి గ్రామానికి త్రాగునీరు ప్రతి ఎకరాకు సాగునీరు అందించాల్సిన పాలక ప్రభుత్వాలు ప్రజల కోసం ప్రాజెక్టులు అన్న సంగతిని మర్చి కాంట్రాక్టర్ల కడుపు నింపడం కోసం ప్రాజెక్టులు అన్న రీతిలో ఆలోచిస్తున్నారని ప్రాజెక్టుల పూర్తి కోసం నిధులు నికరజలాల సాధనే లక్ష్యంగా ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని రాయలసీమ ప్రాంతంలోని నీటి పారుదల ప్రాజెక్టుల స్థితిగతులపై అధ్యయనంలో భాగంగా 2లో

పసుపు పంటకు.,

## తెగుళ్ళు

..వార్త 4వ పేజీలో



# రూ.25 కోట్లకు తుప్పు

**అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట**





కడప బ్యూరో - మేజర్‌న్యూస్

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగులకు అందించాల్సిన స్వయం ఉపాధి పథకాల యూనిట్లు ఆరేళ్లుగా మూలనపడ్డాయి. దిక్కు మొక్కులేదు. అక్షరాల రూ.25 కోట్ల విలువైన మినీ ట్రాక్టర్లు ఎస్క్ వేటర్లు, పూడికతీత యంత్రాలు, గూడ్స్ ఆటోలు, చెత్తసేకరణ వాహనాలకు తుప్పుపట్టింది. అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా కనిపిస్తున్నాయి. కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి అసెంబ్లీ వేదికగా ఈ అంశాన్ని ప్రస్తావించినా.. ప్రభుత్వ స్థాయిలో చర్చించి వెంటనే లబ్ధిదారులకు అందచేస్తామని మంత్రి బాల వీరాంజనేయ స్వామి హామీ ఇచ్చినా ఎటువంటి ఫలితం కనిపించడం లేదు. ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేయలేదని నిరుద్యోగులకు మొండిచేయి చూపుతున్న అధికారుల కళ్ళకు తుప్పుపడుతున్న యంత్రాలు కనిపించడం లేదు.

- ఎమ్మెల్యే మాధవీరెడ్డి ప్రస్తావించినా.. మంత్రి హామీ ఇచ్చినా ఫలితం శూన్యం
- మూలనపడ్డ ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ యూనిట్లు
- వందల ఆటోలు, మినీ ట్రాక్టర్లు, ఎస్క్ వేటర్లు, పూడికతీత యంత్రాలు..
- తుక్కుగా మారినా పట్టించుకోని అధికారులు
- యంత్రాల కోసం కార్పొరేషన్ చుట్టూ నిరుద్యోగుల చక్కర్లు

2 పేజీలో

భారీ వర్షాలకు వల్లూరు మండలంలో

## వరి పంట నేలమట్టం

**ఆంకాయపల్లి, బాలుగారిపల్లిలో 50 ఎకరాల వరి పంట నష్టం**

**రైతుల ఆవేదన - నోటి కాడికి వచ్చిన పంట వర్షాలకు నేలపాలు**



వల్లూరు మేజర్‌న్యూస్ : ఇదివరకు కురిసిన భారీ వర్షాలు వల్లూరు మండలాన్ని దెబ్బతీశాయి, మండల పరిధిలోని ఆంకాయపల్లి, బాలుగారిపల్లి గ్రామాల్లో వరి పంటలు పూర్తిగా నీట మునిగి తీవ్ర నష్టాన్ని కలిగించాయి, వల్లూరు గ్రామపంచాయతీలు రైతులు చెబుతున్న 3లో

జమ్మలమడుగులో వృద్ధ దంపతుల..

## దారుణ హత్య



జమ్మలమడుగు - మేజర్‌న్యూస్: కడప జిల్లా జమ్మలమడుగు మండలం మోరగుడి సమీపంలో జరిగిన వృద్ధ దంపతుల హత్య కలకలం రేపింది. పోలీసులు కథనం ప్రకారం.. నాగప్ప(60), ఓబులమ్మ దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు, 2లో

# సీమ ప్రాజెక్టులు పూర్తి చేయకుంటే.. ప్రజా ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)



ఆదివారం స్థానిక కడప ప్రెస్ క్లబ్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావే శంలో విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబి వెంకటేశ్వరరావు, రైతు సేవా సంస్థ, అధ్యక్షులు అక్కినేని భవానీ ప్రసాద్ జలవనరులు, సాగునీటి ప్రాజెక్టుల విశ్లేషకులు టి. లక్ష్మీనారాయణ, సెంటర్ ఫర్ లిబర్టీ, అధ్యక్షులు నలమోతు చక్రవర్తి లతో కూడిన ప్రతినిధి బృందంతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక బి నారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇద్దరు ముఖ్యమంత్రులు ప్రాతినిధ్యం వహించినా కడప చిత్తూరు జిల్లాల జీవనాడి అయిన గాలేరు నగరి సుజల స్రవంతి నిధుల లేమితనంతో, అటవీ అనుమతుల మంజూరులో జాప్యం వల్ల పనులు పూర్తిగాక అంచనా వ్యయం అమాంతం పెరిగిపోయి. నాలుగు దశాబ్దాలు అయిన పూర్తి కాలేదన్నారు. రెండో దశ పనులు కడప నుండి నగరి వరకు జరగాల్సిన పనులు పూర్తిగా పక్కకు పెట్టి నగిరికి నీళ్లు ఇవ్వకుండానే హంద్రీనీవా రెండో దశ అనుసంధానం పేరుతో కండలేరు కరకంపాడి ఎత్తిపోతల పథకం పేరుతో నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారని గాలేరు నగరి సుజల స్రవంతి 100% గ్రావిటీ కలిగిన ప్రాజెక్టు అన్నారు. కేవలం 4,500 కోట్లు ఖర్చు చేస్తే రెండు లక్షల 75 వేల ఎకరాలకు సాగునీరు, 10 లక్షల మందికి త్రాగునీరు అందించే ప్రాజెక్టును అటకెక్కించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగు గంగ, రాజోలి ప్రాజెక్టుల పూర్తికి, పంట కాలువల నిర్మాణానికి నిధులు కేటాయించడానికి నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం పోలవరం వెనకచర్ల ఎత్తిపోతల పథకం పేరుతో 85 వేల కోట్ల రూపాయలు కాంట్రాక్టర్ల కడుపు నింపి ఆంధ్ర రాష్ట్ర ప్రజల పై అదనపు భారాన్ని మోపడానికి సిద్ధం చేయడమే కాకుండా గోదావరి బనకచర్ల ప్రాజెక్టు పేరుతో రాయలసీమ ప్రాజెక్టులపై పురుగు రాష్ట్రాల వివాదాలకు ఆజ్యం కోయడమేనన్నారు. ఎక్కడైనా ప్రాజెక్టు నిర్మాణానికి గతంలో ఈపీసీ విధానం అమలు చేసేవా రని కానీ ప్రస్తుతం పోలవరం బనకచర్ల ప్రాజెక్టు ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టేందుకు నిర్మాణం, అనుమతులు కూడా కాంట్రాక్టర్లకు కట్టబెట్టడం అంటే ప్రాజెక్టు మొత్తం ప్రైవేటుపరం చేసి దోపిడీకి ద్వారాలు తరచడమే అన్నారు. నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలి: నేటి వివాదాలపై ఏర్పాటైన బచావత ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం 100% నీటి లభ్యత ఆధారంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రాజెక్టుల వారీగా, కర్ణాటక, మహారాష్ట్ర నీటి కేటాయింపులు చేసిందన్నారు. ఆ ప్రాతిపదికన నీటిని వినియోగించు కుంటున్న నేపథ్యంలో కేటాయింపుల ప్రకారం మొదటగా తాము వినియోగించుకున్న తర్వాతే దిగువకు వదులుతామని, బ్రిజేష్ కుమార్నల్ తీర్పు అమలులోకి రాకముందే అనుమతి లేని ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు నీతి కేటాయింపులు చేయాలని ఒకవైపు కర్ణాటక, మరోవైపు మహా రాష్ట్ర వాదిస్తున్న నేపథ్యంలో కర్ణాటక ఎన్నికల సందర్భంగా ఎకోబద్రకు జాతీయ హోదా తెలంగాణ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన నీటిని పున సమీక్ష చేయడంతో పాటు బ్రిజేష్ కుమార్ ట్రిబనల్ తీర్పును యధావిధిగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆపిడ పెట్టు దాఖలు చేసి ఆంధ్ర రాష్ట్రంపై అందులో వెనుకబడిన రాయలసీమపై కక్షగట్టి నిర్ణయాలు చేస్తోందన్నారు. సందట్లో సడేమియా అంటూ ఆంధ్ర రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కేటాయించబడిన నీటిని పున సమీక్షించి తెలంగాణ రాష్ట్రానికి అధిక నేటి కేటాయింపులు చేయాలని అడ్డగోలుగా వాదిస్తోందన్నారు. కృష్ణా నీటి వివాదాలపై ఏర్పాటైన బచావత ట్రిబ్యునల్ తీర్పు శిరోధార్యమన్నారు. బచావోతో ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం నిగులు జలాలను వాడుకునే వెసులు బాటును దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు కల్పిస్తే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మిగులు జలాలను కూడా లెక్కగట్టి పంపకాలు చేయడాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో వ్యాజ్యం నడుస్తుండగానే ఏపీ తెలంగాణ మధ్య ఉన్న నీటి వివాదాలపై తిరిగి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ను కేంద్ర ప్రభుత్వం నియమించడం పట్ల అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. నీటి కేటాయింపులు, వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అఫిడవిట్టి దాఖలు చేయాలని కేంద్ర జల వనరుల సంఘం కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్చ జరపకుండా నిపుణులతో కూడిన కమిటీ గాని అఖిలపక్ష కమిటీ గాని పిలవకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల బచావోత్ ట్రిబ్యునల్ తీర్పుకు భిన్నంగా నీటి కేటాయింపుల్లో హక్కును కోల్పోతే భావితరాలు క్షమించవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఎంవి సుబ్బారెడ్డి, పి భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ సహాయ కార్యదర్శి జి మద్దిలేటి శంకర్ నాయక్ ఎన్ విజయలక్ష్మి కే మునయ్య పి మల్లికార్జున మనోహర్ రెడ్డి నారాయణ బాలచంద్రయ్య యానదయ్య రామాంజనేయులు రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విశ్వనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ.25 కోట్లకు తుప్పు!

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

**వాస్తవానికి గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ కింద బడ్జెట్లో నిధులు కేటాయించి ఆయా వర్గాల నిరుద్యోగులకు అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తోంది. బ్యాంకు లింకేజీతో పాటు నాన్ బ్యాంకింగ్‌తో 30 నుంచి 60 శాతం ఎబ్సిడీతో రూ.లక్ష నుంచి దాదాపు రూ.30 లక్షల వరకు రుణాలు ఇచ్చేవారు. ఈ సందర్భాల్లో వాహనాలు, యంత్రాలు ఇతర వృత్తి పనిముట్లను అందజేసేవారు. తద్వారా నిరుద్యోగుల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేవి. ఆర్థిక స్వాలంబన లభించేది. అందులో భాగంగా ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు మినీ ట్రాక్టర్లు ఎస్క్ వేటర్లు, పూడికతీత యంత్రాలు, గూడ్స్ ఆటోలు, చెత్తసేకరణ వాహనాలను పంపిణీ చేయాలని** సంకల్పించారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో అధికారులు కడప జిల్లాలో సుమారు రూ.25 కోట్లకు పైగా ఖర్చు చేసి వాటిని కొనుగోలు చేశారు. అయితే వీటిని పంపిణీ చేయకుండా మూలన పడేశారు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తుప్పు పడుతున్నాయి. 2014-18 చంద్రబాబు ప్రభుత్వ హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బ్యాంకింగ్, నాన్ బ్యాంకింగ్ ద్వారా ఇచ్చేవారు. 2014-15 ఆర్థిక సంవత్సరంలో 4340 యూనిట్లకు ప్రభుత్వం రూ.17.00కోట్లు కేటాయించింది. 2015లో 4275 యూనిట్లకు రూ.55.27 కోట్లు, 2016-17లో 4025 యూనిట్లకు రూ.57.90 కోట్లు, 2017-18లో 4970 యూనిట్లకు రూ.79.90 కోట్లు, 2018-19 సంవత్సరంలో 8086 యూనిట్లకు రూ.55.12 కోట్లు కేటాయించింది. అప్పటి ఐదేళ్ల కాలంలో చంద్రబాబు హయాంలో జిల్లాకు రూ.357.75 కోట్లు కేటాయించింది. పట్టించుకోని గత ప్రభుత్వం.. 2018-19 ఆర్థిక సంవత్సరంలో లబ్దిదారుల ఎంపికను సకాలంలో పూర్తిచేసినా వాహనాల కొనుగోలులో మాత్రం జాప్యం జరిగింది. మినీ ట్రాక్టర్లు ఎస్క్ వేటర్లు, పూడికతీత యంత్రాలు, గూడ్స్ ఆటోలు, చెత్తసేకరణ వాహనాలు జిల్లాకు సరఫరా అయ్యేలోపు ఎన్నికల హడావుడి మొదలైంది. షెడ్యూలు కూడా వెలువడింది. దీంతో అధికారులు వీటి పంపిణీని నిలిపివేశారు. వీటిని జిల్లా కలెక్టరేట్లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో నిల్వ చేశారు. తర్వాత వాటిని కడప నగర సమీపంలోని మహిళా శక్తి ప్రాంగణంలో ఉంచారు. ఎన్నికల ముగియడం వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వీటిని పూర్తిగా మూలన పడేశారు. లబ్దిదారుల ఎంపిక పూర్తయినందువల్ల వాటిని పంపిణీ చేయాలని నిరుద్యోగులు అధికారుల చుట్టూ ప్రదక్షిణాలు చేసిన ఫలితం కనిపించలేదు. ఒక్కో వాహనం రూ.2.50 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు విలువ చేస్తుందని లబ్దిదారులు చెబుతున్నారు. ఇలా దాదాపు రూ.25 కోట్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. వీటి పంపిణీకి అనుమతి ఇవ్వాలని జిల్లా అధికారులు అనేక పర్యాయాలు ప్రభుత్వాన్ని కోరినా అప్పట్లో జగన్ సర్కారు స్పందించలేదు. ఫలితంగా రూ. కోట్లు విలువచేసే వాహనాలు ఎటువంటి సంరక్షణ లేక పోవడంతో తుప్పుపట్టాయి. మహిళా ప్రాంగణంలో ఈ వాహనాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.

**ఎమ్మెల్యే ప్రభుత్వ దృష్టికి తెచ్చినా..**

గత రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో స్వచ్ఛ సంకల్ప కార్యక్రమాన్ని, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలలో మెకనైజ్డ్ డ్రైయిన్ క్లీనింగ్ కోసం 2017-18, 2018-19 సంవత్సరానికి సంబంధించి జాతీయ సపాయి కర్మచారి ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్ఎస్.కె.ఎఫ్ఎ.సి) జాతీయ ఎస్సీ ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్ఎస్ సి ఎఫ్ డిసి) నిధులు నుండి మన కడప జిల్లాకు ఈ ఆటోలను, ట్రాక్టర్లను, క్లీనింగ్ మిషన్లను మంజూరు చేసింది. రూ.25 కోట్లకు పైగా ఖర్చు చేసి కొనుగోలు చేసిన వాహనాలు, యంత్రాలు తుప్పుపడుతున్నా ప్రభుత్వ పెద్దలు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. జిల్లా అధికారులు అనేక పర్యాయాలు నివేదికలు పంపినా వాటిని బుట్ట దాఖలు చేశారు. ఫలితంగా నిరుద్యోగులు, లబ్దిదారులు ఆశలు వదులుకున్నారు. ఈ వాహనాలను పంపిణీ చేయాలని గతంలో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసరెడ్డి నిరసనా కార్యక్రమాలు సైతం నిర్వహించారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి ఈ విషయాన్ని ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో సైతం ప్రస్తావించారు. ఈ యంత్రాలను నిరుద్యోగులకు పంపిణీ చేయాలని కోరారు. దీనికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వెంటనే స్పందిస్తూ ప్రభుత్వ స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. దీంతో ఆరేళ్లుగా మూలనపడ్డ రూ.25 కోట్ల విలువైన ఈ వాహనాలు మనుగడ లోకి వస్తాయని ఆశించారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం కూడా వీటి గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదు. తమ ప్రభుత్వ హాయంలోనే కొనుగోలు చేసి పక్కనపెట్టిన యంత్రాలు తప్పుపడుతున్నా స్పందన లేదు. కళ్ళముందే కోట్ల విలువైన యంత్రాలు తుక్కుగా మారుతున్నా చలించకపోవడం చూస్తే అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా చెప్పవచ్చు.

# సన్నద్ధంగా ఉండండి!

(మొదటి పేజీ తరువాయి)

మొంథా తుఫాన్ ను ఎదుర్కొనేందుకు తీసుకుంటున్న చర్యలపై జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మండలఅధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.
ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ... "మొంథా" తుఫాన్ ప్రభావం జిల్లాకు కూడా తగిలే ప్రభావం ఉన్నందున.. అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ఎలాంటి పరిస్థితులనైనా సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తం గా ఉన్నదన్నారు. ఈనెల 27, 28వ తేదీలలో రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో భారీ వర్షాలు నేపథ్యంలో సమర్థవంతంగా విపత్తునుఎదుర్కొనేందుకు వివిధ శాఖల వారీ గారూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేసే దిశగా పని చేయాలన్నారు.. మొంథా తుఫాన్ ప్రభావం వల్ల జిల్లాలో ఎక్కడా కూడా ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయి లోని అధికారులను సమన్వయం చేసుకొని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలలో అవసరమైన అన్ని చర్యలు చేపట్టే విషయంలో ఆర్డీఓ పూర్తి స్థాయి లో పర్యవేక్షించాలన్నారు.గుర్తించిన పునవాస కేంద్రాలలో మౌలిక వసతులు, త్రాగు నీరు,ఆహార సరఫరా, విద్యుత్,వైద్య సేవలు అందించాలన్నారు. ప్రమాదకర స్థాయిలో వాగులు,వంకలు పొంగే ప్రాంతాల వైపు ప్రజలు వెళ్లకుండా సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవాలనన్నారు. అలాగే ఎఫెక్ట్ ఏరియాలలో ఉన్న ప్రెగ్నెంట్ మహిళలు, హెల్త్ సమస్యలు ఉన్న వృద్ధులను ముందస్తు చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖాధికారులు, సిబ్బంది 24 గంటలు వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధం గా ఉండాలనన్నారు.

**సమిష్టిగా పని చేయండి..**

ఈ విపత్తు నేపథ్యం లో పూర్తి స్థాయి లో జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధంగా ఉంటూ..జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి, సిబ్బంది సమష్టి కృషితో పనిచేస్తూ...ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. భారీ వర్షాల వలన అన్ని గ్రామాల్లో మంచినీరు, పారిశుధ్యంపై జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.వాగులు, వంకలు ఒడ్డున ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తంగా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పంటలను కాపాడుకునే చర్యలతో పాటు.. చేతికందిన పంట దాన్యాన్ని గోడౌన్లలో భద్రపరుచుకోవాలన్నారు. పశుసంపదను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు.అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు ఆయా మండల తహశీల్దార్లు, ఎంపీడీవోలు లతో పాటు.. సంబందిత శాఖల మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బందిని తుఫాను సహాయక చర్యలకు సిద్ధం గా ఉండాలన్నారు. పీఆర్, ఆర్అండ్బి, గ్రామీణ నీటి పారుదల శాఖ, ట్రాన్స్కో, రెవిన్యూ, వ్యవసాయ సంబందిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.
అత్యవసర సహాయ చర్యలను అందించేందుకు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంతో పాటు కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24ఐ 7 పని చేసేలా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటుచేయడమైనదన్నారు.

# జమ్మలమడుగులో వృద్ధ దంపతుల దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి)

ఒక కుమార్తె ఉన్నారు. మరోవైపు ఓబులమ్మ అంగీకారంతో పెద్దక్క(53)తో సుమారు 30 ఏళ్లుగా నాగప్ప సహజీవనం చేస్తున్నాడు. వీరు తాడిపత్రి రహదారిలో, పెద్ద పసుపుల మోటులో ఇటుకల బట్టీలు నడుపు తున్నారు. నాగప్ప, పెద్దక్క జమ్మలమడుగులోని తాడిపత్రి రహదారిలో శ్రీకృష్ణ మందిరం సమీపంలో ఇటుకల బట్టీ వద్ద నివాసముంటున్నారు. ఓబులమ్మ తన ఇద్దరు కుమారులతో జమ్మలమడుగు పట్టణంలో ఉంటున్నారు. ఆదివారం ఉదయం నాగప్ప, పెద్దక్క తాడిపత్రి రహదారిలోని ఇటుకల బట్టీలో నిద్రిస్తుం డగా గుర్తుతెలియని వ్యక్తులు రోకలి బండతో వారిద్దరి తలలు పగలగొట్టి హతమార్చారు. పక్కనే ఉన్న గదిలో బీరువాలో వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ఈ ఘటన పట్టణంలో సంచలనంగా మారింది. ఈ విషయం తెలియడంతో పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ



హత్యలు డబ్బు కోసమా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా.? అనే కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

# భారీ వర్షాలకు వల్లూరు మండలంలో వరి పంట నేలమట్టం

(మొదటి పేజీ తరువాయి)



అంచనా ప్రకారం దాదాపు 50 ఎకరాల వరి పంట వర్షానికి కిందపడిపోయి పాడయింది, పొలాల్లో నీరు నిలిచిపోయి వరి కుళ్లిపోయే పరిస్థితి ఏర్పడగా, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, నోటి కాడికి వచ్చిన పంట నేలమట్టం కావడంతో వారు తీవ్రంగా ఒత్తిడికి గురయ్యారు,

**రైతుల ఆవేదన..**

సీజన్ ప్రారంభంలో విత్తనాలు, ఎరువులు, మందులు అన్నీ అప్పులు తెచ్చుకొని వేసాం, ఇప్పుడు పంట చేతికి వచ్చేసరికి వర్షాలు కురవడంతో మొత్తం కష్టపడి పండించిన పంట నేల పాలు అయిందని ఆంకాయపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు చెబుతున్నారు, ప్రతి సంవత్సరం ఏదో ఒకటి నష్టమవుతూనే ఉంది, ఈసారి అయినా మంచి పంట వస్తుందని ఆశించాం, కానీ ప్రకృతి దెబ్బకు మరోసారి నిరాశ మాత్రమే మిగిలింది, ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు తగిన పరిహారం అందిస్తే కొంత ఊరట కలుగుతుందని వారు విన్నవించారు, గ్రామాల్లో పరిస్థితి వర్షాల ప్రభావంతో పొలాల్లో నిల్వ నీరు, దారులు చిత్తడిగా మారి రవాణాకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి, పంటలు కూలిపోవడంతో పశువులకు ఆహార లోటు ఏర్పడే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు, కొందరు రైతులు తమ పొలాల్లోని నీటిని తొలగించే పనిలో నిమగ్నమవగా, మరికొందరు నష్టపోయిన పంటను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు, ఇలాంటి విపత్తు సమయాల్లో ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తే వారిలో విశ్వాసం పెరుగుతుంది, రైతు కష్టానికి విలువ ఇచ్చే విధంగా సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు, మొత్తానికి, వర్షాల దెబ్బకు వల్లూరు మండలంలోని రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారు, కష్టపడి పండించిన పంట నేలమట్టం కావడంతో కుటుంబాల ఆర్థిక భారం మరింత పెరిగింది, రైతులు ప్రభుత్వంపై ఆశలు పెట్టుకొని పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు.. వల్లూరు గ్రామ వ్యవసాయ సహాయకుడు మేకల ప్రేమ్ కుమార్ వివరణ - గ్రామాల్లో పడిపోయిన వరి పంటలను పరిశీలించాము నష్టం పై నివేదికను ప్రభుత్వానికి పంపించాము.

### చేతికొచ్చిన పంట నష్టపోయాం



రైతు చిలుమూరి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ చేతికొచ్చిన పంట అకస్మాత్తుగా కురిసిన వర్షాల కారణంగా పంట కింద పడిపోయి 6 ఎకరాలు నష్టపోయాం ప్రభుత్వం మాకు న్యాయం చేసి నష్టపరిహారం ఇవ్వాలి.

# తాళ్ళమాపురం గ్రామంలో హెల్త్ క్యాంప్ విజయవంతం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని తాళ్ళమాపురం గ్రామంలో ఆదివారం శ్రీ శ్రీ హెూలీస్టిక్ హాస్పిటల్ వారి సహకారంతో తాళ్ళమాపురం యూత్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గుండె సంబంధిత వ్యాధులకు, నరాల సంబంధిత వ్యాధులకు, ఎముకల సంబంధిత వ్యాధులకు, మరియు బీపీ, షుగర్ , థైరాయిడ్, విష జ్వరాలు సంబంధిత వ్యాధులకు, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులకు, మెదడు వెన్నుముక నరముల సంబంధిత వ్యాధులకు ఉచితంగా పరీక్ష నిర్వహించారు. అవసరమైన వారికి ఈసీజీ, మరియు మందులు ఉచితంగా అందజేశారు.

## మొంథా తుఫాను నేపథ్యంలో

# అప్రమత్తమైన జిల్లా పోలీసు శాఖ



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో 'మొంథా' తు ఫాను నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ ఎలాంటి పరిస్థితి నైనా ఎదుర్కొనేందుకు సర్వస న్నద్ధమైంది. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ప్రత్యేక బలగాలతో బృందాలను ఏర్పాటు చేశారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో మూడు ప్రత్యేక బృందాలతో పాటు ప్రతి పోలీసు సబ్ డివిజన్ లో ఒక రెస్క్యూ టీమ్ సిద్ధం చేశారు. సహాయక చర్యల్లో పాల్గొనే బృందాలకు అవసరమైన లైటింగ్ సామాగ్రి, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, సహాయ చర్యలు నిమిత్తం తాళ్లు, బాటన్ లతో సంసిద్ధంగా ఉంచారు. నదులు, వాగులు, వంకల పరివాహక ప్రాంతాల్లో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్.పి పోలీసు అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో సహాయక శిబిరాలు, పునరావాస కేంద్రాలు గుర్తించి చర్యలు చేపట్టాలని ఎస్.పి ఆదేశించారు. చెరువులు, కాలువలకు గండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో పోలీసు అధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉధృతంగా ప్రవహించే నదీ పరీవాహక ప్రాంతాలలో ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. ప్రయాణించేందుకు అనువుకాని మార్గాల్లో, నీట మునిగిన రహదారుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి రహదారులను మూసివేయాలని, ఇతర మార్గాల ద్వారా వాహనాలు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఎస్.పి పోలీసు అధికారులను ఆదేశించారు. నదులు, వాగులు, వంకలు, చెరువుల్లో ఈత కొట్టేందుకు వెళ్లడం ప్రమాదకరమని,ఎవ్వరూ ప్రమాదం కొనితెచుకోవద్దన్నారు.

# పోరుమామిళ్ల ఆర్టీసీబస్టాండ్‌లో కంపును తొలగించిన అధికారులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : కడపజిల్లా పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ లోఎట్టకేలకు అధికారులు కంపును తొలగించారు. పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ పునర్నిర్మాణంలో ప్రయా ణికులకు కోసం నిర్మించిన మూత్రశాలను కాంట్రాక్టర్ పగలగొట్టి తిరిగి నిర్మించకుండా వదిలి వేయడంతో ప్రయాణికులు ఆరుబయట మూత్రవిసర్జన చేస్తుండటంతో భరించలేని దుర్వాసన వస్తుండేది. బస్టాండ్ లో అంగళ్లు పెట్టుకున్న యజమానులు దుర్వాసనను భరించలేక బద్వేలు ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్ కు విన్నవించారు. స్పందించిన ఆయన పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ పరిశీలించి వెంటనే మురికి నీరు బయటకు వెళ్లేలా చేయడంతో పాటు చెత్తా, చెదారం అలాగే ఎన్నో రోజుల నుండి పేరుకు పోయిన మట్టి కుప్పలను తొలగించాలని ఆర్టీసీ కంట్రోలర్ జమాల్‌ను ఆదేశించారు. వాటన్నింటిని తన సొంత ఖర్చులతో మొత్తం శుభ్రం చేయించారు. ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

# లింగాల మండలానికి 1100 క్వింటాళ్ల సబ్సిడీ బుడ్డశనగ విత్తనాలు మంజూరు

## మండల వ్యవసాయ అధికారి రమేష్

లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలో సబ్సిడీ శనగ విత్తనాల నమోదు ప్రక్రియ ప్రారంభమైనదని మండల వ్యవసాయధికారి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. లింగాల మండలానికి మొత్తం 1100 క్వింటాళ్ల జేజీ-11 రకం శనగ విత్తనాలు మంజూరయ్యాయని తెలిపారు. వీటిని 25 శాతం సబ్సిడీతో రైతులకు సరఫరా చేస్తామన్నారు. క్వింటాల్ పూర్తి ధర రూ. 7800/- కాగా సబ్సిడీ రూ.1950/- పోనూ రైతు వాటా రూ.5850/- చెల్లించాల్సి వుంటుందన్నారు. ఒక ఎకరా వరకు రెండు 20 కిలోల బస్తాలు అంటే 40 కిలోలు, 2 ఎకరాల వరకు 4 సంచులు అనగా 80 కిలోలు.
2 ఎకరాలు ఆపైన ఉంటే 5 సంచులు అందిస్తామన్నారు. ఒక్కో రైతుకు గరిష్టంగా 100 కిలోల విత్తనాలను అందచేస్తామని తెలిపారు. మండలంలోని శనగ పంట సాగు చేసే రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, ఫోన్ నంబర్తో సంభందిత రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకొని డబ్బులు కట్టాలని ఈ నమోదు ప్రక్రియ రెండు రోజులలో పూర్తి అయినవెంటనే విత్తనాలు పంపిణీ చేస్తామని తెలిపారు.

# శనగ విత్తనాల పంపిణీ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలన

## శనిగ పంట వేసే రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలి మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రైతు సేవ కేంద్రాలలో శనగ విత్తనాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలు మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి పరిశీలించినారు. ప్రతి రైతు వారి పట్టాదారు పాస్ బుక్కులు లేదా వన్ బి అడంగల్లు మరియు ఆధార్ కార్డును తీసుకుని రావాలని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ 28.10.2025 వరకు జరుగుతుందని, కావున రైతులకు ఏదైనా సందేహాలు ఉన్నయెడల రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.మంగళవారం వరకు జరుగుతుందని కావున రైతులకు ఏదైనా సందేహాలు ఉన్నాయెడల రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ప్రతి రైతుకి కనిష్టంగా 20 కిలోల చొప్పున గరిష్టంగా 100 కిలోల చొప్పున పంపిణీ చేస్తున్నామని తెలిపారు . శనగ పంటను సాగు చేసే రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని తెలియజేశారు. వితన శుద్ధి కొరకు టేబుల్ కెన్జోల్ ఒక గ్రాము లేదా విటావాక్స్ పవర్ 1.5 గ్రాములు ఒక కేజీ విత్తనానికి వాడాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగియగానే రెండు, రోజుల వ్యవధిలో శనగ విత్తనాలను రైతులకు అందజేస్తారని తెలిపారు.

# వృద్ధాప్యంలో విషాదం... కుందూలో మృతదేహం లభ్యం

## నదిలో ఫైర్ సిబ్బంది గాలింపు తహాశీల్దార్ ప్రత్యేక చొరవ



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** వృద్ధ దంపతులఆత్మహత్య సంఘటనలో కుందూ నదిలో గల్లంతైన గొంగటి నాగమునేమ్మ(76) ఆచూకీ కోసం ప్రొద్దుటూరు ఫైర్ సిబ్బంది ఆదివారం నదిలోబోటు సహాయంతో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు పుణ్యక్షేత్రమైనవెల్లాల సమీపంలోని కుందూనదిపై నిర్మించిన పాత వంతెన సమీపంలో వృద్ధురాలి మృతదేహం ఉదయం 11 గంటల సమయంలో నీటిపై తేలుతూ కనిపించడంతో ఫైర్ సిబ్బంది కనుగొన్నారు మృతదేహాన్ని బోటులో ఉంచి ఒడ్డుకు చేర్చారు పెద్దముడియం మండలం ఉప్పులూరు గ్రామానికి చెందిన గొంగటి రామసుబ్బారెడ్డి గొంగటి నాగ మునేమ్మ అనే వృద్ధ దంపతులు జీవితంపై విరక్తి చెంది శనివారం వెల్లాల సమీపంలోని కుందూ పాత వంతెన పై నుంచి నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నారు నది ఉధృతిలో కొట్టుకుపోతున్న గొంగటి రామసుబ్బారెడ్డిని స్థానికులుకాపాడి ఒడ్డుకు చేర్చారు నదిలో లభ్యమైన వృద్ధురాలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు రాజుపాళెం పోలీసులు తెలిపారు తహశీల్దార్ మనోహర్ రెడ్డి రెవిన్యూ సిబ్బంది ద్వారా గాలింపు చర్యలకు ఫైర్ సిబ్బందికి సహాయ సహకారాలు అందించారు రెండు రోజులుగా గాలింపు చర్యలను పర్యవేక్షించారు జీవితంపై విరక్తితో వృద్ధుల ప్రాణత్యాగం సంఘటన ప్రతి ఒక్కరిని కలచివేసింది

**ఇల్లు డాక్యుమెంటు పోయినది**

**వల్లూరు మండల పరిధిలోని పెద్దపుత్త గ్రామం నుంచి వల్లూరుకి పోతుండగా నివాసి రాజోలి లక్ష్మీదేవి డోర్ నెంబర్ 1/91ఏ ఇల్లు ఒరిజినల్ డాక్యుమెంట్ ఎక్కడో పడిపోవడం జరిగింది, చుట్టుపక్కల కనిపించలేదు, ఎవరికైనా దొరికి ఉంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేసి ఇవ్వగలరు 9966933959.**

# పోలీసు ఆయుధాల ప్రదర్శన

## ఆసక్తి గా తిలకించిన విద్యార్థులు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోలీసు అమర వీరుల వారోత్సవాల సంధర్భంగా ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో 'ఓపెన్ హౌస్' ఎగ్జిబిషన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.ఆర్ డి.ఎస్.పి నాగేశ్వర రావు మాట్లాడుతూ... పోలీసులు విధి నిర్వహణలో భాగంగా వారు వినియోగించే ఆయుధాలు , దుస్తులు, పనిముట్లు, నేర దర్యాప్తు విధానం తదితర విషయాలను విద్యార్థులకు తెలియజేయడానికి ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ వారోత్సవాల్లో ప్రజల శ్రేయస్సుకు, దేశ రక్షణకు ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.బాంబు డిస్పోజబుల్ టీం, ఫింగర్ ప్రింట్, పోలీసు కంట్రోల్ రూమ్, కమ్యూనికేషన్స్, నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు, ఆయుధాల విడి భాగాల సమాచారం గురించి ( ఎకె 47 , విల్ పిస్టల్, గ్లో 17, కార్బన్ , ఇన్సాస్ రైఫిల్, గ్యాస్ గన్, గ్రేనేడ్, సి.సి.టి.ఎన్.ఎస్, ఫోరెన్సిక్ , ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ తదితర విషయాల గురించి విద్యార్థులకు వివరించారు. బాడీ వర్న్ కెమెరాలు, డ్రోన్ కెమెరా, వి. హెచ్. ఎఫ్ సెట్, రోబో డ్రెస్ ను ప్రదర్శనలో ఉంచారు. బాంబ్ డిస్పో జల్ టీం



వినియోగించే డీప్ సెర్చ్ మెటల్ డిటెక్టర్, టెలిస్కోప్ మ్యానిపులేటర్, రిమోట్ వైర్ కట్టర్ లను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. నగరంలోని వివిధ స్కూళ్లకు చెందిన 400 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్.ఐ శివరాముడు, ఆర్.ఎస్.ఐ లు స్వామినాయక్, అప్పలనాయుడు, రామస్వామిరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ సేవయే మాధవుని సేవ

## మానవత స్వచ్ఛంద సంస్థ పేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారి సమావేశము లో భాగంగా ఆదివారం మానవత డైరెక్టర్ ఎన్ ఎస్ శంభు రెడ్డి అధ్యక్షతన గీతా మందిరం లో సమావేశం నిర్వహించిమానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేపట్టి నటువంటి కార్యక్రమా లు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా సి రామిరెడ్డి రిటైర్డ్ తహసిల్దారుహాజరై ఆయన ప్రసంగిస్తూ సమా జంలో మానవత విలువలు నానాటికి క్షీణిస్తున్నాయి అన్నారు.వీటిని పునర ుద్ధరించటానికి మానవత సంస్థ కృషి చేయవలసినదిగా సూచించారు . అనం తరంమానవత చైర్మన్ డివి కొండారెడ్డి మాట్లాడుతూ సభ్యత్వ నమోదును పెంచవలసినదిగా కోరారు. పులివెందులకు చెందిన కే చిన్నయ్య కాలు విరిగి సర్జరీ చేయించు కొని ప్రస్తుతము డయాలసిస్ ట్రీట్మెంట్ తీసుకుంటున్న విష యమును వారి కుమార్తె మహేశ్వరిమానవత సంస్థ దృష్టికి తేవడంతో.వారికి సంస్థ తరుపున 7400 రూపాయలు ఆర్థిక సహాయము అందజేయడం జరిగి ందన్నారు. సమా వేశానికి హాజరైన సభ్యులకు అల్పా హారం ఏర్పాటుచేసిన మానవతాసంస్థ చైర్మన్ దేవి రెడ్డి కొండారెడ్డి సంస్థ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## మానవత సేవలు విస్తృతం చేసేందుకు కృషి

### - ఛైర్మన్ బంద్రెడ్డి చక్రపాణిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ సేవలను మరింత విస్తృతం చేసేందుకు కృషి చేయాలని ఆ సంస్థ మండల శాఖ ఛైర్మన్ బంద్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. ఆదివారం స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో సంస్థ మాసాంతర సమావేశం ఏర్పాటు చేశారు. ఛైర్మన్ బంద్రెడ్డి చక్రపాణిరెడ్డి, అధ్యక్షుడు డా.యోగశ్వర బాబు లు పలు అంశాలపై దిశానిర్దేశాలు చేశారు. ప్రతి ఒక్కరూ ఉత్తమ సమాజ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలని, వీటికి అణుగుణంగా ప్రజల్లో విస్తృత స్థాయి అవగాహన కల్పించాలని సంస్థ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. సమాజంలోని నిరాశ్రయులు, అభాగ్యులు, అనాధల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని, వీరికి మానవత సంస్థ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అలాగే భవిష్యత్ కార్యాచరణ గురించి సభ్యులతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కావలి క్రిష్ణతేజ, డా.రాజారాం, బాలాజీ, చలపతి పాల్గొన్నారు.

## సమైక్య నగర్ వాసులు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై మోహన్ కుమార్ గౌడ్



**పెండ్లిమర్రి ,మేజర్‌న్యూస్ :** మండలానికి అతి సమీపంలో ఉన్న సమైక్య నగర్ కాలనీవాసులు రాబోయే రెండు మూడు రోజుల్లో తుఫాను కారణంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న రాష్ట్ర ప్రభుత్వ హెచ్చరికల సందర్భంగా అప్రమత్తంగా ఉండాలని పిల్లలు, వృద్దులు సమీపంలోని వంక దగ్గరకు వెళ్ళవద్దని తగిన జాగ్రత్తలు తీసుకొని ఇంటి వద్దనే ఉండాలని పలు సూచనలు చేస్తూ హెచ్చరించారు.... ఈ సందర్భంగా కాలనీవాసులు ఆయనతో మాట్లాడుతూ, వస్తున్న తుఫానుల వల్ల గత మూడు సంవత్స రాలుగా కాలనీ వదిలిపెట్టి మండలంలోని జూనియర్ కళాశాలలో కుటుం బాలతో సహా తలదాచు కుంటున్నామని, వంక ద్వారా సజావుగా సాగే వర్షపు నీరు కొద్దిమంది స్వార్థపరుల వల్ల అధిక వరవడితో కాలనీని జలదిగ్బంధం చేస్తుందని, పై నుండి వస్తున్న వర్షపు నీరు మామూలుగా అయితే మూడు కాలువల ద్వారా వెళ్లాలని కానీ కొద్ది మంది స్వార్థపరులు తమ స్వప్రయోజనాల కోసం రెండు కాలువలను పూర్తిగా మూసి వేయటంతో మిగతా మూడో కాలువ ద్వారా మా కాలనీకి అధిక వరవడితో వర్షపు నీరు మమ్మల్ని ముంచేస్తుందని ఈ విషయంపై తమరు తగిన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని కోరారు.

## చిన్నన్న రూములు 25 వ వార్డులో కోటి సంతకాల సేకరణ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్నన్న రూములు 25 వ వార్డులో ఆదివారం వైకాపా యువ నాయకుడు పోరెడ్డి జస్వంత్ రెడ్డి (నాని), కౌన్సిలర్ మల్లికార్జున, అంజనప్పల ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, మాజీ చైర్మన్ చిన్నప్ప లు హాజరై కోటి సంతకాల సేకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలతో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాల గురించి వివరించి వారితో స్వచ్ఛందంగా సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభు త్వంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 5 మెడికల్ కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావడం జరిగి ందన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయ కుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్ర ంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైకాపా నాయకులు గుడ్ల రమణ, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పసుపు పంటకు., తెగులు

**- అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలి - సకాలంలో మందులు పిచికారి చేయాలి - హార్టికల్చర్ అధికారి రామకృష్ణ**

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** వర్షాకాలంలో పసుపు పంటకు ఆకుమచ్చ తెగులు ఆశిస్తాయని, రైతులు అప్రమత్తంగా ఉండి పలు జాగ్రత్తలు తీసుకోవాలని హార్టికల్చర్ అధికారి రామకృష్ణ చెబుతున్నారు. వారి వివరాల మేరకు మైదుకూరు నియోజకవర్గంలో ప్రధాన వాణిజ్య పంట పసుపు పంట. ఈ ఏడాది మైదుకూరు మండలంలో సుమారు 1269 ఎకరాలు, దువ్వూరులో 807 ఎకరాలు, ఖాజీపే టలో 630 ఎకరాలు, చాపాడులో 427 ఎకరాలలో రైతులు పసుపు పంటను సాగు చేశారు.వర్షాకాలంలో పసుపు పంటలో ముఖ్యంగా ఆకుమచ్చ, తాటాకు తెగుళ్ల ఆశిస్తాయి రైతులు. ఈ తెగుళ్ల సోకినపుడు పసుపు పంటలో ఆకులకు మచ్చలు ఏర్పడతాయని. పట్టించుకోక పోతే పంట. పూర్తిగా నాశనం అయ్యే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. దీని నివారణకు కార్బెండజిమ్ ఒక గ్రాము లేదా మ్యాంకోజేబ్ 3 గ్రాములు లేదా ప్రొపికానోజోల్ ఒక ఎంఎల్ లేదా డైపెన్కోజ్గల్ ఒక ఎంఎల్ లీటరు నీటిలో కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు మార్చి మార్చి పిచికారి చేయాలని సూచిస్తున్నారు. అంతేకాకుండా వర్షాలు తగ్గిన వెంటనే రెండు లేదా మూడు సార్లు పొటాషియం నైట్రేట్ (13-0-45) 5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని 5 గ్రాములు లీటరు నీటితో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలని తెలిపారు. రైతులు ఏవైనా సందేహాలు ఉంటే మమ్మల్ని సంప్రదిం



ఆర్టికల్చర్ అధికారి రామకృష్ణ

చవచ్చు. అధికారుల సూచనల మేరకు మాత్రమే పురుగు మందులను వాడాలి. ఎక్కువ మోతాదులో పిచికారి చేస్తే పంటలు నాశనం అవుతాయిఅని ఉద్యాన శాఖ అధికారులు తెలుపుతున్నారు. దువ్వూరు మండలంలోని గుడి పాడు, గొల్లపల్లె,రామాపురం, చిన్న సింగనపల్లె,మదిరేపల్లె, బాలాయపల్లె ,మూడిండ్లపల్లె , కానగూడూరు, జిల్లెల్ల, దువ్వూరు, పెద్ద జొన్నవరం తదితర గ్రామాలలో రైతులు పసుపు పంటను సాగు చేశారు.

## చెన్నూరులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### సిబ్బందికి విధులు కేటాయింపు

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** తుపాను కారణంగా వచ్చే భారీ వర్షాల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మండల తహసీల్దార్ టి. సరస్వతి తెలిపారు.ఈ మేరకు ఆమె ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.అక్టోబర్ 25 నుండి 29 వరకు కంట్రోల్ రూమ్‌లో డ్యూటీ నిర్వహించేందుకు సిబ్బందిని నియమించినట్లు తహసీల్దార్ తెలిపారు.చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లో పలు గ్రామాల విఆర్ఓలు,సిబ్బంది రెండు షిఫ్టులుగా విధులు నిర్వర్తిం చనున్నారు .డ్యూటీకి నియమితులైన వారిలో ఎస్.సదిక్ బాషా చిన్నమాచుపల్లి,లక్ష్మీదేవి కొండపేట,వేణుగోపాల్ రామానపల్లి,పి.వెంకట సుబ్బయ్య శివాలపల్లి,జి. వెంకటశివ గుర్రంపాడు, భాస్కర్ రెడ్డి చెన్నూరు -III, వినోద్ బలసింగనపల్లి, షేక్ రసూల్ చెన్నూరు -III ఉన్నారు.కంట్రోల్ రూమ్ ప్రధాన బాధ్యత రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగ సుబ్బారెడ్డి,జూనియర్ అసిస్టెంట్ వెంకట సుబ్బయ్య పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.సిబ్బంది ఆయా గ్రామాల్లో విధులు నిర్వర్తిస్తూ వరదల వల్ల తలెత్తే సమస్యలను వెంటనే అధికారులకు తెలియజేయాలని తహసీల్దార్ సరస్వతి ఆదేశాల్లో పేర్కొన్నారు.

## వైఎస్ఆర్సిపి మండల మహిళా విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సి.కరీమున్నిసా



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ల మండ లానికి చెందిన షేక్ చాంద్ బాయ్ గారి కరిము న్నీసా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరుమా మిళ్ల మండలం మహిళా విభాగం ఎగ్జి క్యూటివ్ మెంబర్‌గా నియమి తులయ్యారు. ఈ నియామకం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ఎంపీ అవినాష్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి , ఎమ్మెల్సీ శ్రీ డీసీ గోవిందరెడ్డి గ, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి ల సూచనల మేరకు జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున మండల మహిళా విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పార్టీ అధిష్టానం నియమించినందుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## సామాజిక సేవలతో గుర్తింపు సాధ్యం

### - ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** సామాజిక సేవలతో తమ గుర్తింపు సాధ్యమని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ జె.దీప్తి అన్నారు. ఏడు రోజుల పాటు ఎన్ఎస్ఎస్ 11,13,14,15 విభాగాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రజలకు, విద్యార్థులకు సామాజిక ఆర్థిక సర్వే, సేంద్రీయ వ్యవసాయం, మాదక ద్రవ్యాల నిర్మూలన తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు. గ్రామాల్లోని ప్రజలు చైతన్యవంతం కావడం, వివిధ అంశాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని డా.జె.దీప్తి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగాల అధికారులు డా.తిరుపతి రెడ్డి, గోవర్ధన్, సుబ్బరాయుడు, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

### స్వచ్ఛందంగా పాల్గొంటున్న ప్రజలు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** రాష్ట్రం లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన 17 మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తున్న నేపథ్యం లో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ప్రజా ఉద్యమం లో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పులివెందుల పట్టణంలో వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు . పులివెందుల పట్టణంలోని సుజాత థియేటర్, జూబ్లీ బస్టాప్, ప్రశాంత్ నగర్, నగరి గుట్ట, పుల్లారెడ్డి హాస్పిటల్ ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఇంటింటికి వెళ్లి స్వచ్ఛందంగా సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్, వైఎస్ మనోహర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి , పట్టణ ఉపాధ్యక్షుడు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి ,మధుసూదన్ రెడ్డి , లు హాజరై సంతకాలు ప్రజలతో చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వలన ప్రజలకు కలిగే నష్టం గురించి ప్రజలకు వివరించారు . ఈ కార్యక్రమం లో జశ్వంత రెడ్డి, మహి, అరుణమ్మ, రఫీ, బ్యాటరీ ప్రసాద్ , కౌన్సిలర్ లు మల్లికార్జున, ఎస్టీ నాయకులు అంజనప్ప, తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారం ఢమాల్




**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగింది. భూములు, స్థలాల యజమానులను కుబే రులుగా మార్చింది. సాగుకు యోగ్యం కానీ భూములకు రెక్కలు వచ్చి, ఎకరం కోటి రూపాయలు ధర పలికింది. పైసా పెట్టుబడి లేని, లక్షకు సున్నాలు తెలియని బ్రోకర్లు లక్షాధికారులుగా మారారు.భూమి, స్థలాల విలువలకు మరింత ధర టోకెన్లపై బ్రోకర్లు పెంచడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం లేచింది. వచ్చే కమిషన్లను విని పొట్ట పొడిస్తే నాలుగు అక్షరాలు రాని వ్యక్తులు కూడా బ్రోకర్ల అవతార మెత్తారు. బ్రోకర్లకు మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారం ఆర్థిక ఎదుగుదలకు నిచ్చెన వేసింది. అయితే నేడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చితికెలబడి, వెంచర్ల నిర్వాహకులు ప్లాట్ల కొనుగోలు లేక ఊగిసలా డుతున్నారు. రాబోవు 10 సంవత్సరాల కు పలకాల్సిన ధర బ్రోకర్ల పుణ్యమా అన్నట్లు టోకన్లపైనే స్థలాలు ధరలు పెరిగి నిలిచాయి. మరింత ధరకు విక్రయించి లాభాలు ఆర్జించవచ్చన్న వారి ఆశలు నిరాశలయ్యాయి. స్థలా లకు, భూములకు పెట్టుబడి కి తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించే అందుకు తిరిగి వడ్డీ డబ్బుల కోసం పరిగడాల్సిన పరిస్థితి, పెట్టుబడి పోను లక్షలు వెనుకేసుకుందామని స్థలాలపై పెట్టుబడి పెట్టి సొంతం చేసుకున్న వారు పెట్టిన పెట్టుబడికి తక్కువైన విక్రయిస్తామన్న ఎవ్వరు ముందుకు రాకపో వడంతో తెచ్చిన డబ్బులకు తన్నుకొస్తున్న వడ్డీలు ఎలా చెల్లించాలని మార్గాలు వెతుకుతున్నారు. చేను బొందు బోయిన కూలి బొందు బోధన్నట్లు బ్రోకర్ల ఆర్థికంగా ఎదిగారు. పల్లెల నుండి పొట్ట చేత పట్టుకొని వచ్చి, అటు ఇటు కమీషన్లతో లక్షలు వెనకేసుకొని, కార్లు, స్థలాలు కొని నివాసాలు ఏర్పరచుకున్న బ్రోకర్లు లేకపోలేదు. మరింత పెరిగిన స్థలాల ధరలతో మధ్యతరగతి ప్రజలు రెండు సెంటు భూమి కొనుగోలు గగనంగా మారింది. లక్షలు పెట్టి స్థలం కొనుగోలు చేసినా ఇండ్లు కట్టలేక, జాగాను ఖాళీగా ఉంచితే, కబ్జారాయుల నుండి స్థలాలను కాపాడుకోలేమని, స్థలాల కొనుగోలుకు వెనకడుగు వేస్తున్నారు. ఇక బ్రోకర్లు వ్యాపారాలు లేక చెక్కర్లు కొడుతున్నారు. తూర్పు, ఉత్తరం ముఖాలకు, త్రిబుల్ బెడ్ రూమ్, గదులతో సౌకర్యంగా నిర్మించుకునే విధంగా విశాలమైన రోడ్లు ఉన్నాయని, గత ధరల కన్నా తగ్గించి ఇస్తారని కొనుగోలు దారుల వద్దకు రోజు విడిచి రోజు వెళ్లి, వేరొకరు అడుగుతున్నారని, అడ్వాన్సు చెల్లించి అగ్రిమెంట్ వ్రాయించు కోవాలని వ్యాపార ధోరణితో కమిషన్ల కోసం పడరాని పాట్లు పడుతున్నారు, రెండు ఎకరాలు, ఐదు ఎకరాలు కొనుగోలు చేసి చూడ చక్కగా గృహాలు నిర్మించి, రంగులు పూయించి అమ్మ కానికి సిద్ధంగా ఉంచిన, గృహాల కొనుగోలుకు ఎవ్వరు ముందుకు రాకపోవడంతో త్రిబుల్ బెడ్ రూమ్ కూడిన ఇండ్లు అమ్మబడును అని బిల్డర్లు సెల్ నెంబర్ తో బోర్డు పెట్టి, రంగయ్యా రండి అంటూ గతంలో చెప్పిన ధర కంటే మరింత తగ్గించి ఇస్తామని, పెట్టిన పెట్టుబడికి వడ్డీలు అధికమవుతుండడంతో తక్కువైన బయటపడతామన్న ధోరణి స్పష్టంగా వారి ముఖాల్లో కనబడుతుంది.

## నామకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వనాథరెడ్డి.



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణ వాస్తవ్యులు బుధవారపు కృష్ణమూర్తి, శ్రీమతి అనిత ల మనవరాలు .కనుమర్లపూటి ప్రసాద్ (శ్రీరామచంద్ర వరప్రసాద్), శ్రీమతి శ్రీదేవి గార్ల మనవరాలు.రఘు, శ్రీమతి శ్రావ్య ల కుమార్తె నామకరణ మహోత్సవ కార్యక్రమము బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమములో పోరుమామిళ్ల ఆర్యవైశ్య ప్రముఖులు, వైయస్సార్సీపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు టెట్ తీర్పుపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలి

### పీఆర్సీని నియమించి 30శాతం ఐఆర్ ప్రకటించాలి - ఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి




**బి కోడూర్ మేజర్‌న్యూస్ :** పన్నెండవ పీఆర్సీని నియమించి వెంటనే 30 శాతం ఐఆర్ ను ప్రకటించాలనీ,టీచర్లందరికీ టెట్ తప్పనిసరి అన్న సుప్రీంకోర్టు తీర్పుపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఎస్టీయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం బి.కోడూరు మండలంలోని దంతెలపల్లె గ్రామ సమీపంలోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ ఫంక్షన్ హాల్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఎస్టీయు పోరుమామిళ్ల రీజియన్ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రఘునాథరెడ్డి మాట్లాడుతూ, ఐదేళ్లకొకసారి పిఆర్సీని అమలు చేయాల్సిన ఆనవాయితీని ప్రభుత్వాలు గాలికి వదిలేసి, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ కాలయాపన చేయడం ఫలితంగా ప్రతిసారి రెండు,మూడు సంవత్సరాల కాలాన్ని నోషనల్ రూపంలో నష్టపోవాల్సి వస్తుందన్నారు. 12వ పి.ఆర్.సి అమలు గడువు రెండున్నర సంవత్సరాలు ఆలస్యమైన కమిషన్ ఏర్పాటుపై గాని,ఐఆర్ ప్రకటనపై గాని ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు.వెంటనే పిఆర్సీ కమిషన్ ను నియమించి 30 శాతం ఐ.ఆర్ ను ప్రకటించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పెండింగ్ బకాయిల చెల్లింపుల విషయంలో రూట్ మ్యాప్ ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులుగా మేము మానెల జీతాల నుండి మినహాయించి మేము పొదుపు చేసుకున్న ఏపీజిఎల్ఐ,జెడ్పిపిఎఫ్ చెల్లింపుల కోసం నిధులు కేటాయించామనడం ఎంతవరకు సబబన్నారు. సర్వీసులో ఉన్న టీచర్లు అం దరూ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) పాస్ కావాలన్న సుప్రీంకోర్టు తీర్పుపై దేశంలోని లక్షల మంది టీచర్లు గందరగోళ పరిస్థితిలో ఉంటే స్పందించాల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం తగదన్నారు. టీచర్లు పిల్లలకు చదువు చెప్పాలా? లేక టెట్ కోసం చదువుకోవాలా! అర్థం కాని అయోమయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు.వెంటనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం స్పందించి సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసి టీచర్లకు ఉపశ మనం కలిగించాలన్నారు. లేనిపక్షంలో భారీ ఉద్యమం చేపట్టాల్సి వస్తుం దన్నారు. అదేవిధంగా కేజీబీవీల యందు పనిచేస్తూ మంచి ఫలితాల కోసం విశేష కృషి చేస్తున్న ఎ.ఎస్.ఒ లు, సి.ఆర్.టిలు, పిజిటిలకు ఎంటిఎస్, ఈహెచ్ఎస్, కారుణ్య నియామకాలు వర్తింపజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మోడల్ స్కూల్ టీచర్లకు 62 సంవత్సరాల పదవీవిరమణ వయసు,కారుణ్య నియామకాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష,సంగమేశ్వరరెడ్డి, రాష్ట్రకార్యవర్గసభ్యులు సురేష్ బాబు,రమణారెడ్డి,బాలగంగిరెడ్డి, రాష్ట్ర కమిటీ కన్వీనర్లు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి,కుండా భాస్కర్, యు. సుబ్రహ్మణ్యం, జి.శివారెడ్డి, సిపిఐ బద్వేలు ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, ఏఐటీయూసీ రాష్ట్రఉపాధ్యక్షులు చాంద్బాషా, రాష్ట్ర కౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, సీనియర్ నాయకులు బాలరాజు, వాకా చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గసభ్యులు శేఖర్ బాబు, సత్యనారాయణ,గురయ్య, వెంకటరామయ్య,రాజగోపాల్ రెడ్డి శ్రీని వాసులు,కలసపాడు,కాశినాయన,బికోడూరు,పోరుమామిళ్ల మండల శాఖల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వెంకటరెడ్డి, రవీంద్రబాబు,కుమార్ బాబు, పుల్లయ్య,ప్రసాద్,నారాయణ, బి.శ్రీనివాసులు,జయరామిరెడ్డి తదితర మండల కార్యవర్గ సభ్యులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆంధ్ర వాల్మీకి బహుముఖ ప్రతిభకు నిదర్శనం మందర వ్యాఖ్య'

## డాక్టర్.పోలు దాసు నరసింహారావు.

**పెండ్లిమర్రి వై.వి.యూ.. మేజర్‌న్యూస్ :** విశ్రాంత అధికారి, రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ ఆంధ్రవాల్మీకి వావిలికొలను సుబ్బారావు బహుముఖ ప్రతిభకు నిదర్శనం 'మందర వ్యాఖ్య' అని రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ విశ్రాంత అధికారి డా పోలుదాసు నరసింహారావు అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' 148వ సదస్సులో భాగంగా 'ఆంధ్రవాల్మీకి మందర వ్యాఖ్య విశిష్టత' అనే అంశంపై ప్రసంగ కార్యక్రమం ఆదివారం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో నిర్వహించారు. హైదరాబాదు వాస్తవ్యులు, రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ విశ్రాంత అధికారి డా పోలుదాసు నరసింహారావు వక్తగా విచ్చేశారు. డా పోలుదాసు నరసింహారావు తన ప్రసంగంలో వావి కొలను సుబ్బారావు వాసుదాసుగా ప్రసిద్ధులన్నారు. ఆయన వాల్మీకి మహర్షి సంస్కృతంలో రచించిన రామాయణాన్ని 'ఆంధ్ర వాల్మీకి రామాయణం' అనే పేరుతో యథాతథంగా పద్యరూపంలో అంటే 24వేల శ్లోకాలను 24వేల పద్యాలతో అనువదించి ఒంటిమిట్ట కోదండరామునికి అంకితమిచ్చారన్నారు. అందువల్ల ఆయన 'ఆంధ్రవాల్మీకి'గా కొనియాడబడుతున్నారన్నారు. న్యాపతి సుబ్బారావు పంతులు, వావిలాల శివావధానులు ప్రేరణతో వావిలికొలను సుబ్బారావు తాము రచించిన రామాయణానికి 'మందరం' అనే పేరుతో వ్యాఖ్యానాన్ని రచించారన్నారు. మందర వ్యాఖ్యానంలో మూల పద్యం, ప్రతి పదార్థం, తాత్పర్యం, విశేషార్థం, ధ్వన్యర్థం, శాస్త్ర చర్చలు, ఛందో వ్యాకరణ విశేషాలు, అలంకార విశేషాలు, వేదపురాణ సంబంధమైన విషయాలు, మంత్రశాస్త్ర విషయాలు, సాహితీ ప్రియులకు, భక్తులకు ప్రపన్నులకు కావలసిన సర్వ విషయాలు విశదంగా, విపులంగా ఉన్నాయన్నారు. రామాయణ విషయంలో కొందరికి ఉన్న సందేహాల గురించి చర్చించారన్నారు. రామాయణకాలం నాటి మనదేశ విభాగం గురించి చెప్పారన్నారు. సీతారామ లక్ష్మణుల సంచార మార్గాలను తెలిపే పటాలను చిత్రించి, శ్రీరాముని దిన చర్యను వివరించడం విశేషమన్నారు. రామాయణంలోని ముఖ్యమైన స్త్రీ, పురుషుల గుణవర్ణాలను ఇందులో పేర్కొన్నారన్నారు. కిష్కింధకాండలో ఆంధ్రవాల్మీకి ప్రదర్శించిన కవితా ప్రతిభను, విజ్ఞానశాస్త్ర విషయాలను, లౌకిక విషయాలను జోడించి వ్యాఖ్యానించిన తీరును పలుపద్యాలు ఉదాహరించి తెలియజేశారు. కార్యక్రమాన్ని డా భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, డా చింతకుంట శివారెడ్డి సమన్వయం చేశారు.కార్యక్రమ ప్రారంభంలో వక్త డా పోలుదాసు నరసింహారావును సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, డా చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు ఎన్. రమేశ్ రావు, జి.హరిభూషణరావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్. వెంకట రమణ, ఎం.మౌనిక, సిబ్బంది కలసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో వక్త కుటుంబ సభ్యులు నిర్మల, రేఖ, యజ్ఞప్రియ, విజయకుమార్, రమేశ్, భూపతి రాయల్, రాజారెడ్డి, డా జి.వి. సాయిప్రసాద్, కొత్తపల్లి రామాంజనేయులు, కొండూరు జనార్దన రాజు, శ్యామసుందర్ రెడ్డి, బాలరాజేశ్వర రెడ్డి, శ్రీకాంత్, కుమార్, రఘునాథ రెడ్డి, డా చంద్రశేఖర రెడ్డి, రమణమూర్తి పాల్గొన్నారు.






# భారీ వర్షాల వల్ల పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

### అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలి

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** జిల్లాలో తుఫాను ప్రభావంతో ఎడతెరిపిలేని వర్షాల వలన నీట మునిగిన పంటల రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదు కోవాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాలోపత్తి, సజ్జ, జొన్న, వేరుశనగ, వరి, పొగాకు, కూరగాయల పంటలు, మొక్కజొన్న, మిరప, టమోటా, తదితర పంటలు నీట మునగడంతో రైతులు భారీగా నష్టపోయారని ఆవేదన వ్యక్త పరిచారు. లక్షలాది రూపాయలు అప్పులు చేసి వేసిన పంటలు చేతికొచ్చే దశలోఈ విధంగా నీట మునగడంతో రైతులు లబోది అంటున్నారన్నారు.జిల్లా వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికను పంపాలన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పంట నష్టం పరిహారం అందజేయాలని ఆయన కోరారు. జిల్లాలో దాదాపు వేల హెక్టార్లలో పంట నష్టం సంభవించిందని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోకుంటే రైతులు ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారని ఆయన అన్నారు.

# పోలీస్ వ్యవస్థపై విద్యార్థినిలకు అవగాహన

## - వేంపల్లె సీఐ టి.నరసింహులు




**వేంపల్లె మేజర్‌న్యూస్ :** పోలీస్ వ్యవస్థపై విద్యార్థినిలకు అవగాహన కల్పించినట్లు వేంపల్లె సిఐ టి.నరసింహులు అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు వివిధ అంశాలను వివరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే పోలీస్ వ్యవస్థపై అవగాహన ఏర్పరచుకోవడం అవసరమన్నారు. పోలిసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా పోలిసు వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలు, వివిధ విభాగాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. పోలీస్ వ్యవస్థలో వివిధ స్థాయిల్లో ఉండే అధికారులు, సిబ్బంది విధులు, చట్టాలు, వీటి అమలు, ప్రజల రక్షణ, శాంతి భద్రతలు, మహిళల బద్రతపై శక్తి యాప్ తదితర అంశాలను విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాల్ నాయక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పట్రా కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటె తమ లక్ష్యం

### రాష్ట్ర అధ్యక్షులు హనుమంత రాయుడు, అధ్యక్షులు ఆంజనేయులు,వేముల ఎంపీపీ చల్లా వెంకట నారాయణ

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పట్రా కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రత్యేక ఏర్పాటే తమ కులస్థుల లక్ష్యం అని ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్ద పోతుల హనుమంత రాయుడు, సంఘం అధ్యక్షులు వేముల ఎంపీపీ చల్లా వెంకట నారాయణ, అధ్యక్షులు చిన్న ఆంజనేయులు,ప్రధాన కార్యదర్శి రెడ్డేప్ప,జిల్లా అధ్యక్షులు గుజ్జు రామాంజనేయులు,లక్ష్మీనారాయణ,గంగినాయుడు ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ ,విజన్ నాయుడు,చిట్టి బాబు,రాము ఆదివారం పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ పట్రా ప్రగతి సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఆదివారం ఉదయం 10గంటలకు పులివెందుల లోని రాణితోపు ఎదురుగా ఉన్న శుభం కళ్యాణ మండపం నందు ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి సంక్షేమ సంఘం సమీక్ష సమావేశం ను వారు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తం గా 25 లక్షల జనాభా కలిగి ఉన్నాం అని,తమ కులస్థులు వివిధ వృత్తుల్లో జీవిస్తున్నారు అని,గతం లో తమ కులస్థులు ఓసి జాబితా లో ఉండే వారు అని,దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తమ కులస్థుల ను గుర్తించి బిసి - ఏ జాబితాలో చేర్చడం జరిగింది అని, దాని ద్వారా చాలామంది ఉన్నత చదువులు చదవడం జరిగింది అన్నారు.అంతే కాకుండా గత ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో బిసి లకి పెద్ద పీట వేయడం తో తమ కులస్థులు చాలా మంది ఎంపీపీ లుగా, జడ్పి టిసిలుగా ,సర్పంచ్‌లుగా , యంబిసి డైరెక్టర్లుగా పదవులు చేపట్టారు అని అన్నారు. ఇప్పుడు ఇంతటి తో ఆగకుండా తమకులస్తులకి చట్ట సభల్లో అవకాశం కల్పించాలని వారు రాజకీయ పార్టీలను కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తమ కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు,ఎవరైతే తమ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ తో పాటు చట్టసభలలో అవకాశం కల్పిస్తారో వారికి మాత్రమే తమ కులస్తులు రాబోయే ఎన్నికల్లో మద్దతు తెలుపుతామన్నారు..ఈసమావేశం లో రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో ఇప్పటి వరకు సాధించిన విజయాలు పైన చర్చించారు,సంఘం బలోపేతం కోసం కొన్ని ప్రధాన నిర్ణయాలను తీసుకున్నారు. భవిష్యత్ లక్ష్యాలను సభ్యులకు తెలిపారు. సంఘం బలోపేతం కోసం తీసుకోవలసిన చర్యలు,అలాగే రాష్ట్ర జిల్లా కమిటీలకు దిశ నిర్దేశం ను పెద్దలు తెలియజేశారు,రాజకీయాల్లో సంఘం పాత్ర,రాబోయే రోజుల్లో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు , చట్ట సభల్లో ప్రాధాన్యం పైన సుదీర్ఘంగా వారు చర్చించారు.అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పట్రా సంక్షేమ సంఘం లో మార్పులు చేర్పులు చేశారు,అనంతరం కడప జిల్లా బ్రహ్మం గారి మఠం వద్ద నూతనంగా నిర్మిస్తున్న పట్రా కులస్తులు అన్నదాన సదనం గురించి చర్చించారు.అలాగే అఖిల భారత పట్రా ప్రగతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గా మల్లిఖార్జున,సురేష్,వెంకట రామప్ప,చిన్న,ఎల్ ఐ సి రమణ,వీరప్ప లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు,పెద్దలు అధ్యక్షులు రామకృష్ణ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్,జిల్లా అధ్యక్షులు లక్ష్మి నారాయణ,కొండ నారాయణ, లోకేష్, గోసుల గంగులయ్య,నంద్యాల గొడ్డువెలుగుల రవీంద్ర,, నరసింహ, గౌరవ అధ్యక్షులు విజయన్ నాయుడు, సాయి రామ్,కడప జిల్లా అధ్యక్షులు గంగినాయుడు,బ్రహ్మ నాయుడు,రాష్ట్ర కమిటీ సభ్యులు శోభన బాబు,రామకృష్ణ,తలుపుల రవీంద్ర రెడ్డి,లోకేష్,రామమోహన్, శరత్ ,సాగర్,జినగల చంద్ర,పాపయ్య,వెంకటరమణ,రాజయ్య,సుధాకర,సుబ్బా నాయుడు, ప్రవీణ్, దామోదర నాయుడు,మునిస్వామి,రాజేంద్ర నాయుడు, రామాంజనేయులు బృందా వనం ,పోతినెని రాము,సుబ్బు,నాగేశ్వర్ రావు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పట్రా కులస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీటీఎఫ్ రీజియన్ కార్యాలయం నందు సర్వసభ్య సమావేశం




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని ఏపీటీఎఫ్ రీజియన్ కార్యాలయం నందు స్టేట్ కౌన్సిల్లర్ సురేంద్రనాథరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు టెట్ ఎగ్జామ్స్ అనేది అయేమయం మరియు పెద్దభారంతో మానసికముగా విద్యార్థులకు భోధన చేయడం కష్టతరంగా ఉంటుంది. టెట్ విషయం లో ప్రభుత్వం పునరాలోచన చేసి సమస్య పరిష్కారం చేస్తే విద్యాశాఖ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఉద్యోగులకు పిఆర్సి, ఐ ఆర్ మరియు రావలసిన బకాయల గురించి ప్రభుత్వం వీలైనంత త్వరగా ఆలోచించాలని తెలిపారు. అలాగే సిపిఎస్ ను రద్దుచేయాలన్నారు.ఈ సమావేశం నందు పాల్గొన్న ఉపాధ్యాయులు శ్రీనివాసులరెడ్డి, సుబ్బయ్య, సత్తార్,భూపాలరెడ్డి, జగన్మోహనరెడ్డి, భాస్కరెడ్డి, కృష్ణారెడ్డి నరసింహారెడ్డి, వెంకటరామిరెడ్డి, బాలచంద్రయ్య,గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- మండలంలో పునరావస శిబిరాలు ఏర్పాటు - తాత్కాలిక శిబిరాలను పరిశీలించిన తహసిల్దార్ శోభన్ బాబు, ఎంపీడీవో వెంకటరమణయ్య**



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** రానున్న తుఫాన్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ శోభన్ బాబు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చిన్నదండ్లూరు, ఇల్లూరు, హనుమనగుత్తి గ్రామాలలో ఏర్పాటుచేసిన తాత్కాలిక పునరావాస శిబిరాలను ఎంపీడీవో వెంకటరమణయ్య తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తుఫాన్ వల్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విపత్తుల నిర్వహణ శాఖ సూచన మేరకు ప్రజలందరినీ అప్రమత్తం చేసినట్లు తెలిపారు. రానన్న మూడు రోజుల్లో తుఫాన్ ప్రభావం వల్ల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు ముందస్తు తరలించే భాగంగా తత్కాలిక పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో నది పరివాహక ప్రాంతాలలో నీటి ప్రభావం ఉధృతమై గ్రామాలలోకి నీళ్లు వచ్చిన విషయం తెలిసిందేనని అన్నారు. ముందస్తు చర్యలలో భాగంగా పునరావాస శిబిరాలను ఏర్పాటు చేశా మన్నారు. గ్రామాలలో రెవిన్యూ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలి పారు. తుఫాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున రెవెన్యూ అధికారులు ప్రజలకు ముందస్తు జాగ్రత్తలు సూచనలు అందిం చాలని సూచించారు. తాత్కాలిక పునరావాస శిబిరాలను ప్రజలు ఉపయో గించుకోవాలని అన్నారు. తుఫాన్ ను ఎదుర్కోవడానికి ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా రెవెన్యూ అధికారులు సూచనలను ప్రజలందరూ పాటించాలని సూచించారు.

## ఎర్రగుడిపల్లి కోటి సంతకాల సేకరణ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపు మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో భాగంగా 15 వార్డు ఎర్రగుడిపల్లి లో మునిసిపల్ చైర్మన్ వర ప్రసాద్ ,కౌన్సిలర్ పురుషోత్తం గారు,మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి , వైసీపీ నాయకులు కృష్ణమూర్తి ,సూర్య నారాయణ ఆధ్వర్యం లో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ప్రైవేటు పరం చేయడం వల్ల జరిగే అనర్థాలు గురించి ప్రజలకు వివరించడం జరిగింది .తదనంతరం ప్రజలు అందరూ సంతకాలు చేయడం జరిగింది. కార్యక్రమం లో ప్రకాశ్,సుమిత్ర, సుధాకర్, సురేష్,రాజా, కార్తీక్,వంశీ, వినోద్, ఓబు లేసు, నరసిం హులు,అంజలి,దేవి,వెంకటస్వామి మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ వెట్టి చాకిరి చేయిస్తున్న వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి**



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని ప్రకాష్ నగర్ లో ఉన్న టువంటి సాంఘిక సంక్షేమ హాస్టల్ -2 ని ఆదివారం ఎస్ఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో సందర్శించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సాంఘిక సంక్షేమ వసతి గృహం నందు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ పెద్ద పెద్ద చెట్లను ఎక్కించి విద్యార్థుల చేత వార్డెన్ హరికృష్ణ కొట్టించడం జరిగింది. ఇదేమిటని ఎస్ఎఫ్ఐ నాయకులు అడుగగా అడ్డగోలుగా సమాధానం చెప్పడం జరిగింది. విద్యార్థులు దూర ప్రాంతాల నుండి చదువు రీత్యా వచ్చిన వారిని క్రమశిక్షణ చదువు నేర్పించాల్సిన వార్డెన్ హరికృష్ణ గొడ్డు చాకిరి చేయించడం దుర్మార్గమని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్న అక్కడ ఉన్నటువంటి వార్డెన్ పని మనసులలాగా విద్యార్థులను బెదిరించి వారితో చెట్లు కొట్టించడం లాంటివి వెట్టిచాకిరి చేయిస్తున్న వార్డెన్ పై జిల్లా అధికారులు విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతావని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు అభినయ్, నగర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అఖిలేష్, నవీన్,అద్భుత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై నీళ్లు పొలాల్లోకి- రైతుల ఇక్కట్లు

**- నేషనల్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే - పండించిన పంట నీటి పాలు అవుతోంది రైతులు ఆవేదన - పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు**

**పులివెందుల మేజర్‌న్యూస్ :** బెంగళూరు టు విజయవాడ నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డుకు పోయిన భూముల యజమానులు రోడ్డులో నీళ్లు పొలాల్లోకి వచ్చి పంటలు నాశనం అవుతున్నాయని వేముల మండలం చింతల జూటూరు, పెద్ద జూటూరు, నల్లచెరువు పల్లి, గ్రామాల రైతులు వాపోతున్నారు. నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో పంట పొలాలలోకి నీళ్లు రాకుండా చూడాల్సిన గుత్తేదారులు పంట పొలాల్లోకి నీళ్లు వచ్చే విధంగా రోడ్డు ఏర్పాటు చేశారని రైతులంటున్నారు. ఎన్నోసార్లు వారిని అడ్డగించిన అధికారులకు తెలియజేసిన ప్రజాప్రతినిధులకు తెలియజేసిన వారి పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా వర్షాలు పడినప్పుడు రోడ్డులో నీళ్లు పొలాల్లోకొస్తే పంట ఏ విధంగా పండించుకోవాలని రైతులంటున్నారు. రోడ్డు వేశారులే అనిపొలంలో పంట వేస్తే వర్షం పడినప్పుడు నీళ్లన్నీ పొలాల్లోకి వచ్చి పంట నిట్ట నిలువునా మునిగిపోయి కుళ్ళిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గ్రీన్ ఫీల్డ్ హైవే సంబంధించిన గుత్తేదారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు వచ్చి మా సమస్యను పరిష్కరించాలని రైతుల కోరుతున్నారు. గతంలో కూడా ఇదే విధంగా వర్షాలు పడి పంటలు నీట మునిగిపోయి కుళ్ళిపోయి లక్షల రూపాయలు నష్టం వచ్చిందని రైతన్నలు అంటున్నారు.

### నీట మునిగిన పంటకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలి ప్రజా ప్రతినిధులు అధికారులు మాకు న్యాయం చేయాలి

గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే రహదారి ఏర్పాటు చేసినందుకు మాకు ఎలాంటి ఇబ్బంది లేదని, ఈ ఏర్పాటు చేయడం వలన రోడ్డులోని వర్షపు నీరు





పొలాలలోకి వచ్చి పంట అంతా నీటి పాలవుతుందని రైతన్న చింతూరు గ్రామానికి చెందిన అన్నా రెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నాకు నేషనల్ హైవే రహదారి సమీపంలో 15 ఎకరాల భూమిలో 5 ఎకరాలు రోడ్డుకు పోయిందని, నష్టపరిహారం చాలా తక్కువ ఇచ్చినప్పటికీ రోడ్డు వచ్చిందన్న ఆనందంతో పట్టించుకోవడంలేదని, కానీ రోడ్డులో నీళ్లు పొలాల్లోకి రావడంతో లక్షల రూపాయలు నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. వర్షపు నీటిలో మునిగిపోయిన పంటకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పరిష్కారం చూపాలని ఆయన కోరారు.

# సబ్సిడీ సెనగ విత్తనాల కోసం రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లు

**పులివెందుల మేజర్‌న్యూస్ :** సబ్సిడీ సెనగ విత్తనాల కోసం రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లు మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి పులివెందుల మండలంలో ఈ రభి సీజన్లో శనగ పంట సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం సబ్సిడీతో శనగలు అందిస్తుందని మండల వ్యవసాయ అధికారి ఈ చెన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల మండలానికి 500 క్వింటాళ్ల శనగలు మంజూరు అయినట్లు తెలిపారు. సెనగ సాగు చేసే రైతులు రైతు సేవ కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని తెలిపారు. సెనగల పూర్తి ధర క్వింటాలకు రూ 7800 కాగా రాయితీ క్వింటాల్కు రూ 1950 పోను రైతు వాటా క్వింటాల్కు రూ 5850 కట్టవలసి ఉంటుంది అని తెలిపారు. ప్రతి రైతుకు విస్తీర్ణాన్ని బట్టి గరిష్టంగా ఐదు బ్యాగులు (100 %న్రస్త్ర%) పంపిణీ చేస్తామని తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యక్రమం ముగిసిన వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా సెనగ విత్తన పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. సబ్సిడీ ద్వారా శనగలు తీసుకున్న రైతులు తప్పనిసరిగా పంట సాగు చేసి రబీలో పంట నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు

# మీ సంతకమే మీ పిల్లల భవిష్యత్

**- కోటి సంతకాలతో కూటమిని నిలదీద్దాం - కూటమి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడదాం - మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందాం! - గాలి”మాటలు, డబ్బు మూటలపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై చూపాలి - వైసిపి సింహాద్రిపురం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి**

**పులివెందుల మేజర్‌న్యూస్ :** మీ సంతకం మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని, కోటి సంతకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈనెల 28వ తారీకు ప్రజా ఉద్యమ కార్యక్రమానికి పార్టీ నేతలు కార్యకర్తలతో పాటు ప్రజలందరూ భాగస్వాములు కావాలని వైసీపీ సింహాద్రిపురం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను తీసుకువచ్చారన్నారు. వాటిని ప్రైవేటుపరం చేసేందుకు సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. దీని వల్ల పేద విద్యార్థులకు వైద్యవిద్య దూరమవుతుందన్నారు. మెడికల్ కళాశాలలను రక్షించుకుంటేనే భవిష్యత్తులో పేదల పిల్లలు డాక్టర్లవుతారన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యాన్ని భ్రష్టుపట్టించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, ఇప్పటికే ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్లో పెట్టిన కారణంగా ఆ సేవలు నిలిచిపోయాయన్నారు. సూపర్ సిక్స్ సూపర్ ఫట్ అయ్యిందని ఆమె పేర్కొన్నారు. గ్రామాల్లో బెల్టు షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొండలను, గుట్టలను వదిలిపెట్టడం లేదని ఎడాపెడా దోచేస్తున్నారన్నారు. మద్యం, గ్రావెల్, ఇసుకపై వచ్చే ఆదాయంపై దృష్టి పెడుతున్నారే తప్ప.. ప్రజల సమస్యలను పట్టించుకునే పరిస్థితిలో పాలకులు లేరన్నారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించడమే వైఎస్సార్ సీపీ లక్ష్యమన్నారు. మెడికల్ కళాశాలల పీపీపీని వ్యతిరేకించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వ మెడలు వంచుదామన్నారు. ముడుపు లకోసమే



మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ - చంద్రబాబు దురాలోచనపై ఫైర్! చంద్ర బాబు ముడుపుల కోసమే మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్నారని, 17 మెడికల్ కళా శాలలు రాష్ట్రానికి తేవడమన్నది ఒక చరిత్ర అన్నారు. అది జగనన్న సృష్టించాడన్నారు. అవిపూ ర్తయితే ఎక్కడ జగనన్నకు పేరుప్రతిష్ఠలు వస్తాయో అన్న కుతంత్రంతోనే మెడికల్ కళాశాలలను పీపీపీ డుండుండుం అంటూ ప్రైవేటు పరం చేసేస్తున్నారన్నారు. సంపద సృష్టి అంటే వేలల్లో ఖర్చుపెట్టి చదివే విద్యార్థులు లక్షల్లో ఖర్చుపెట్టి చదివేలా చెయ్యడమేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలు బాగుంటే, చంద్రబాబు కొమ్ముకాసే నారా యణ, చైతన్యల కలెక్షన్లు తగ్గిపోతాయి కను కే నిర్మాణంలో ఉన్న పాఠ శాలలను కూడా కట్టడం ఆపేశారన్నారు. విద్యా, వైద్యం ప్రజల హక్కని అది నాణ్యతతో అతి తక్కువ ఖర్చుతో పేదవారికి అందించాలన్నారు. అవి అందిం చడం వీలుకానప్పుడు ప్రభుత్వాలు ఎందుకని ప్రశ్నించారు. బినామీల కోసం వైద్యవిద్యను ప్రైవేటీకరణ చేయడం సిగ్గుచేటన్నారు. మెడికల్ కళాశాలలపై పచ్చిగా అబద్దాలు చెప్పే వారికి ఏయే ప్రాంతంలో మెడికల్ కళాశాలలు ఏయే దశలో ఉన్నాయి. అవి పూర్తయితే పేద విద్యార్థులకు ఎంత మేలు జరుగుతుందని కోటి సంతకాల సేకరణ ద్వారా తెలియజేద్దామంటూ శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# వర్షాల వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

## నష్టపరిహారం అందేలా చర్యలకు ఆదేశాలు



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** ఇటీవల ఖాజీపేట మండల పరిధిలో కురిసిన భారీ వర్షాలు రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. వరి పంటలు నీటమునిగి నేలవాలడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ శనివారం ఏటూరు గ్రామాన్ని సందర్శించి వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.రైతులు వర్షాల కారణంగా భారీగా నష్టపోయామని, ఖర్చులు తిరిగి రావడంలేదని ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై సుధాకర్ యాదవ్ జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారి చంద్ర నాయక్ తో ఫోన్‌లో మాట్లాడి, నష్టపోయిన పంట పొలాలను తక్షణమే పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతుల పట్ల ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎవరూ నిరాశ చెందవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ లక్ష్మి రెడ్డి, కేసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ రవీంద్రారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిని నాగర్చన, తహసిల్దార్ రమణమ్మ,మండల టీడీపీ నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మంథా తుఫాన్ పై భయాందోళన వద్దు

## జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్

కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్: మంథా తుఫాను వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం కానీ, ఆస్తి నష్టం కానీ వాటిల్లే అవకాశం లేకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన సహాయక చర్యలు అందించేందుకు అప్రమత్తంగా ఉందని. భయభ్రాంతులను చేసే పుకార్లను నమ్మకుండా.. ప్రశాంతంగా ఉండాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ ఆదివారం ఒక ఒక ప్రకటన ద్వారా జిల్లా ప్రజలకు సూచించారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో మంథా తుఫాన్ ప్రభావం కడప జిల్లాకు కూడా ఉండడంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రాష్ట్ర వాతావరణ విపత్తుల నియంత్రణ శాఖ రెడ్ అలెర్ట్ ను ప్రకటించిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ.. పలు హెచ్చరికలను కూడా జారీ చేశారు.

# బద్వేల్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కార్పొరేషన్ డైరెక్ట్ వెంకటసుబ్బయ్య వినతి..!

## స్పందించిన రెవెన్యూ డివిజనల్ అధికారి. మున్సిపల్ కమిషనర్





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలో వరుసగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం అదేవిధంగా గృహాల మధ్య మురికి నీరు మున్సిపాలిటీ పరిధిలోని చుట్టుపక్కల వచ్చే మురికి నీరు అన్ని ప్రధాన రహదారి అయినా మైదుకూరు రోడ్డులోని స్టేట్ బ్యాంకు సమీపంలో దాదాపుగా మోకాల్లో వర్షపు నీరు నిల్వ ఉండడంతో అటు వాహనదారులు ప్రయాణికులు వ్యాపార సంస్థలు బ్యాంకులో లావాదేవీలు నిర్వహించేందుకు వచ్చి ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలంటే మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి కి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య తెలపగా వెంటనే ఆయన స్పందించి రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ సంప్రదించడంతో వెంటనే రెవెన్యూ డివిజనల్ అధికారి మున్సిపల్ కమిషనర్ నేషనల్ హైవే వారిని సమావేశపరిచి డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలపగా నేషనల్ హైవే సిబ్బంది రెవిన్యూ, మునిసిపల్ అధికారులు సిబ్బంది సంయుక్త ప్రణాళిక బద్ధంగా డ్రైనేజీ సమస్య వల్ల మున్సిపాలిటీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కాకుండా ఉండేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు వాసవి కాంప్లెక్స్ నుంచి స్టేట్ బ్యాంకు వరకు పాత డ్రైనేజీని తొలగించి దాని స్థానంలో నూతనడ్రైనేజీ నిర్మించి మురికినీరు ఎక్కడ ఆటంకం లేకుండా వెళ్లేందుకు ఆదివారం ఎన్ హెచ్ సిబ్బంది ఆర్డిఓ చంద్రమోహన్ మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణలో చర్యలు చేపట్టారు. తత్వరిగిన నూతన డ్రైనేజ్ ఏర్పాటు చేసి బద్వేల్ మున్సిపాలిటీలోని ప్రజలు డ్రైనేజీ నీరు వల్ల సమస్యలకు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తున్న రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ కు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య ధన్యవాదాలు తెలిపారు..

# మొంతా తుఫాన్‌పై ముందస్తు చర్యలు ప్రారంభం - వల్లూరు అధికారుల అలర్ట్

## జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అతిథి సింగ్, ఆదేశాలతో అధికారుల సమీక్ష
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
## అవసరమైన వారికి షెల్టర్ సౌకర్యాలు సిద్ధం – ప్రభుత్వం ముందస్తు చర్యల్లో భాగంగా తహసీల్దార్ శ్రీవాణి..






**వల్లూరు మేజర్‌న్యూస్:** జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అతిథి సింగ్, ఆర్డీవో జాన్ ఇర్విన్ ఆదేశాల మేరకు వల్లూరు మండల తహసీల్దార్ శ్రీవాణి ఆదివారం మండల పరిధిలోని అన్ని విభాగాల అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు, 27 28 రెండు రోజులపాటు అధికారులు అంతా అలర్ట్‌గా ఉండాలని అన్ని విభాగాల అధికారులను ఆదేశించారు, ఈ సందర్భంగా విలేకరుల ద్వారా తహసీల్దార్ మాట్లాడుతూ వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం మొంతా తుఫాన్ ప్రభావంతో వచ్చే రెండు రోజుల పాటు ( ఈ నెల అక్టోబర్ 27, 28) భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు పూర్తి జాగ్రత్తగా ఉండాలని సూచించారు, ఎక్కడైనా పాడుబడిన గోడలు, సవుడు మిద్దెలు, లేదా ఇబ్బందికర పరిస్థితులు ఉన్న చోట ఉండకూడదు, వర్షాల వల్ల వాగులు, వంకల దగ్గరికి కూడా వెళ్లకుండా ఉండాలి, కరెంటు వల్ల కూడా జాగ్రత్తలు తీసుకోండి, ఇబ్బందులు ఎదురైన వారు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి, అవసరమైన వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన షెల్టర్‌లలో సురక్షితంగా ఉండే సౌకర్యం కల్పించాం అని తెలిపారు, వల్లూరు మండల పరిధిలో ఇబ్బందులు ఎదుర్కొనే ప్రజల కోసం గంగాయపల్లి ఏపీ మోడల్ స్కూల్ మరియు సమీపంలోని జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ ప్రాంగణాల్లో షెల్టర్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఈ కేంద్రాల్లో ప్రజలకు వసతులు సహాయం వంటి అన్ని అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉంచాం అన్నారు, ప్రభుత్వం ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని విభాగాల అధికారులను అలర్ట్‌లో ఉంచిందని, ప్రతి గ్రామంలో పరిస్థితులను పర్యవేక్షించడానికి అధికారులంతా అందుబాటులో ఉన్నారని చెప్పారు, ప్రజల భద్రత మాకు ముఖ్యమైనది ఏ సమస్య ఉన్నా వెంటనే సమాచారమివ్వండి, అధికారులు మీ వద్దకు వస్తారు అని భరోసా ఇచ్చారు, తుఫాన్ ప్రభావం దృష్ట్యా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు రెండు రోజుల పాటు ( 27, 28) సెలవులు ప్రకటించినట్లు తహసీల్దార్ తెలిపారు, ప్రజలు అత్యవసర పనులు తప్ప బయట తిరగకూడదని సూచించారు, మండల పరిధిలోని అన్ని విభాగాల అధికారులూ ప్రజలకు అందుబాటులో ఉంటారు, ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించకండి, ప్రభుత్వం ప్రతి పరిస్థితిని సమీక్షిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది, ఎవరైనా ఇబ్బందులు పడితే వెంటనే మాకు సమాచారం ఇవ్వండి ప్రజలను అప్రమత్తం చేశారు..

# పదోన్నతులు, పి.ఆర్.సి బకాయిల చెల్లింపులో జాప్యం తగదు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పదోన్నతులు, పి.ఆర్.సి బకాయిల చెల్లింపులో జాప్యం తగదని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి ప్రభుత్వానికి తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీరాములపేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు 30మంది తాము ఎదుర్కొంటున్న సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని ఆయనను కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవో అమలులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ, పాలిటెక్నిక్ అధ్యాపకులు తమ న్యాయమైన హక్కుల కోసం పోరాటాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులకు మాట్లాడుతూ, ఏఐసిటిఈ సిఫార్సుల ప్రకారం ఏడవ పీఆర్సీ 2016 జనవరి 1 నుండి అమలు కావాల్సి ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం జీవోను మాత్రం 2022 జూలైలో ఆలస్యంగా ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ జీవోలో పొందుపరిచిన విధంగా, 2019 నుండి 2022 వరకు గల పీఆర్సీ బకాయిలు విడతలవారీగా చెల్లిస్తామని పేర్కొన్నప్పటికీ, ఇప్పటివరకు తమకు ఒక్క రూపాయి కూడా జమ కాలేదని తెలిపారు. అంతేకాకుండా, 2016 నుండి 2019 వరకు ఉన్న పీఆర్సీ బకాయిల గురించి అసలు ప్రస్తావనే లేదని, దీనివల్ల అధ్యాపకులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. మరోవైపు, జీవో నిబంధనల ప్రకారం అధ్యాపకులకు కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ ను అమలు చేయవలసి ఉన్నా, 12 సంవత్సరాల అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఒక్క సిఏఎస్ ప్రమోషన్ కూడా ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. ఈ కారణంగా వారికి తమ వృత్తిపరమైన పురోగతి నిలిచిపోయిందని, ప్రభుత్వమే అధికారికంగా జారీ చేసిన జీఓలోని నిబంధనలను పాటించకపోవడం సరికాదన్నారు. పే స్కేల్స్ అమలులో జరుగుతున్న ఈ ఆలస్యం, సిఏఎస్ నిలిపివేత అధ్యాపక వర్గానికి తీవ్ర అన్యాయమన్నారు. కాయిలు చెల్లించడంలో జరుగుతున్న జాప్యాన్ని ప్రభుత్వం వెంటనే సరిదిద్దాలని, అర్హులందరికీ సిఏఎస్ ప్రమోషన్లు కనీసం త్వరగా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ అధ్యాపకులకు ఈ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, వీలైనంత త్వరలో పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.




సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, తొండూరు, చక్రాయపేట, వి.ఎన్.పల్లి, గోపవరం
సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

## గ్రంథాలయ ఛైర్మన్ జంబాపురం రమణా రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ



పులివెందుల, మేజర్‌న్యూస్: కడప జిల్లా మాజీ గ్రంథాలయ ఛైర్మన్ జంబాపురం రమణా రెడ్డిని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పరామర్శించారు. కడప జిల్లా మాజీ గ్రంథాలయ ఛైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణా రెడ్డిని శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆదివారం పరామర్శిస్తూ ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రమణా రెడ్డిని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి ఆరోగ్యం గురించి పరామర్శించి అనంతరం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, శస్త్రచికిత్స విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం కుదుటపడుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని, మళ్లీ ప్రజా జీవితంలో చురుకుగా పాల్గొనాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూరరెడ్డి, జమ్మల మడుగు చిన్నా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కలసపాడులో తుఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### తాసిల్దార్ మధురవాణి. ఎంపీడీవో మహబూబ్ బీ



**కలసపాడు, మేజర్‌న్యూస్:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో మొంత తుపాను కారణంగా వచ్చే భారీ వర్షాల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కడప జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలసపాడు తహసీల్దార్ మధురవాణి,ఎంపీడీవో మహబూబ్ బీ, మాట్లాడుతూ కలసపాడు తహసీల్దార్ కార్యాలయంలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మండల తహసీల్దార్ మధురవాణి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ తెలిపారు.ఈ మేరకు వారు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ 25 నుండి 29 వరకు కంట్రోల్ రూమ్‌లో డ్యూటీ నిర్వహించేందుకు సిబ్బందిని నియమించి నట్లు తహసీల్దార్ తెలిపారు.కలసపాడు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లో పలు గ్రామాల విఆర్ఓలు,సిబ్బంది రెండు షిఫ్టులుగా విధులు నిర్వర్తించనున్నారు.డ్యూటీకి నియమితులైన వారిలో వీఆర్వోలు వేణుగోపాల్ విజయరామ్ రెడ్డి వెంకటసుబ్బమ్మ నాగూర్ వలి చిన్న రాయుడు కొండయ్య జయరాం రెడ్డి సూర్య సుధాకర్ రావు, రామలక్ష్మమ్మ, వీఆర్వోలు .కంట్రోల్ రూమ్ ప్రధాన బాధ్యత రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సింధుజ, పర్యవేక్షణ చేస్తారని వారు తెలిపారు. సిబ్బంది ఆయా గ్రామాల్లో చెరువుల దగ్గర కుంటల దగ్గర సగిలేరు దగ్గర విధులు నిర్వర్తిస్తూ వరదల వల్ల తలెత్తే సమస్యలను వెంటనే అధికారులకు తెలియ జేయాలని తహసీల్దార్ మధురవాణి ఎంపీడీవో మహబూబ్ బీ, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వారి సిబ్బంది మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ రాము, మండల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్టియు మండల శాఖ నూతన అధ్యక్షులు జయరామిరెడ్డి

### ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హుసేన్, ఆర్థిక కార్యదర్శులుగా బాల చెన్నయ్య ఏకగ్రీవ ఎన్నిక.



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల ఎస్టియు మండల నూతన అధ్యక్షులు జయరాం రెడ్డి ప్రధాన కార్యదర్శి అబ్దుల్ హుస్సేన్ ఆర్థిక కార్యదర్శిగా బాల చెన్నయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పోరుమామిళ్ల మండల జిల్లా కౌన్సిలర్ పుల్లయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా బి. కోడూరు మండలంలోని దంతలపల్లె సత్యనారాయణ స్వామి కళ్యాణ మండపం నందు జరిగిన రీజనల్ సర్వసభ్య సమావేశంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా జనార్ధన్ శెట్టి, సి. వి. బి. వి. సుబ్బారావు, అసోసియేట్ అధ్యక్షులుగా రామకృష్ణారెడ్డి, యమ్. సి. గురయ్య, మహిళా కమిటీ కన్వీనర్స్‌గా సదా లక్ష్మీదేవి, ఎస్ గౌసినిషా, మహిళా ఉపాధ్యక్షులుగా ఎస్.సుహాసిని జిల్లా కౌన్సిలర్లుగా ఒ.చంద్రహారెడ్డి, జి. శ్రీనివాసులు ఆర్.గురయ్య, బి.బాషశ్రీ సి.వెంకట్‌రెడ్డి, యస్. జాఫర్ తదితరులను ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల బాధ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తూ, సంఘపురోభివృద్ధికి తోడ్పడుతామని తెలియ జేస్తూ,మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎల్.ఐ.సి మెగా కుంభకోణం ... మోడీపై మనీ లాండరింగ్ కేసు నమోదు చేయాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ డిమాండ్




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారత బీమా సంస్థకు చెందిన రూ. 33 వేల కోట్ల రూపాయల నిధులను అదాని కార్పొరేట్ కంపెనీలకు దారి మళ్లించిన ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ డిమాండ్ చేశారు. కడపలోని తన కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ చరిత్రలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లో మధ్యతరగతి, పేద ప్రజలు తమ భవిష్యత్తు అవసరాల కోసం దాచుకున్న సుమారు 33 వేల కోట్ల రూపాయలను అదాని కార్పొరేట్ కంపెనీలకు ప్రధాని నరేంద్ర మోడీ దారి మళ్లించారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ మెగా కుంభకోణానికి పాల్పడ్డాడని ధ్వజమెత్తారు. పర్యవసానంగా ప్రజల సొమ్మును దోపిడీ చేసిన ప్రధానిగా నరేంద్ర మోడీ చరిత్రహీనుడయ్యారన్నారు. అంతేకాకుండా ఎల్‌ఐసి ప్రైవేటికరణకు వ్యతిరేకంగా ఆందోళనలు చేయడంతో వెనక్కు తగ్గినట్లు ఆరోపించారు. ప్రస్తుతం పరోక్షంగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను కాకుండా ఎల్‌ఐసి నిధుల ప్రైవేటీకరణకు నరేంద్ర మోడీ పాల్పడ్డాడని విమర్శించారు. అదాని కంపెనీలు ఇప్పటికే అప్పుల ఊబిలో పీక లోతుల్లోకి కూరుకు పీకల్లోతుల్లోకి కూరుకు పోయాయన్నారు. ఈ పరిస్థితులలో ప్రజల సొమ్ము కూడా తిరిగి వస్తుందన్న భరోసా లేదన్నారు.

## జిల్లా అధికారులు న్యాయం చేయండి

### నూర్ మహమ్మద్ ఖురేష్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** తన తండ్రి నుంచి సంక్రమించిన అస్తి దక్కకుండా నా సోదరులు అన్యాయం చేస్తున్న తరుణంలో తనకు తగిన న్యాయం జరిగేలా చూడాలని కడప నగరం నకాష్‌కు చెందిన నూర్ మహమ్మద్ ఖురేషి కోరారు. ఈ మేరకు ఆయన తన సమస్యపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి షేక్ మహ్మద్ గౌస్‌కు చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం రెవెన్యూ పొలంలో జయరాజ్ గార్డెన్ దగ్గర సర్వే నెంబర్ 132%-ఏ1కు సంబంధించి 2.65 ఎకరాలు భూమి ఉందన్నారు. తమ తాత నుంచి వచ్చిన ఆస్తి తదనంతం తమ తండ్రికి వచ్చిందన్నారు. నా సోదరులు ఆయన బ్రతికి ఉన్నప్పుడే బహుమతిగా ఇచ్చినట్లు మోసపూరితంగా రాయించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం చట్ట ప్రకారం తనకు అందులో భాగం రావాల్సి ఉండగా నా చిన్న తమ్ముడు షేక్ ఇంతియాజ్ బాషను ఈ విషయంగా ప్రశ్నిస్తే తనపై దాడి చేయడమే కాకుండా చంపుతానని బెదిరిస్తున్నారని తెలిపారు. తండ్రి ఆస్తిలో న్యాయపరంగా తనకు భాగం ఉంటుందని తెలిపారు. అలా కాకుండా అన్నదమ్ములు ఆస్తి భాగ పరిష్కారాలు చేయకుండా దాడులు చేస్తున్నారని కావున దయవుంచి జిల్లా ఎస్పీ, కలెక్టర్, జిల్లా అధికారులు తన ఆవేదనను గుర్తించి వెంటనే న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు.

## మెంతా తుఫాను సహాయ కార్యక్రమాల్లో పాల్గొనండి




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మెంతా తుఫాను తీవ్ర రూపం దాల్చనున్నదనే వాతావరణ శాఖ, ప్రభుత్వ హెచ్చరికల నేపథ్యంలో తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన సహకారం అందించేందుకు యుటిఎఫ్ శ్రేణులు, ఉపాధ్యాయులు సిద్ధమవాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్ పాలెం మహేష్ బాబులు కోరారు.తుఫాను సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకొని, ప్రజలకు అండగా నిలవాలని కోరుతూ ఆదివారం సాయంత్రం కడపలోని యుటిఎఫ్ భవన్లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావం తీవ్ర రూపం దాల్చి మెంతా తుఫానుగా మారిన నేపథ్యంలో రానున్న రెండు రోజులపాటు జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన జారీ చేసినందువల్ల అధికారులతో పాటు, యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు ప్రజలకు నష్టం వాటిల్లకుండా సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## అమెరికన్ బీమా కంపెనీల ప్రయోజనం కోసమే వాషింగ్టన్ పోస్ట్ నివేదిక

### ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి



**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** అమెరికన్ బీమా కంపెనీల ప్రయోజనం కోసమే వాషింగ్టన్ పోస్ట్ పత్రిక తాజా నివేదిక అని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి విమర్శించారు. వాషింగ్టన్ పోస్ట్ పత్రిక భారతదేశంలోని ప్రభుత్వ బీమా సంస్థ ఎల్ఐసికి వ్యతిరేకంగా తప్పుడు ఆరోపణలు చేసిందని అన్నారు. ఈ మీడియా సంస్థ భారతదేశంలో ప్రవేశించాలనుకునే అమెరికన్ బీమా కంపెనీలకు మేలు చేసేందుకు ఎల్ఐసి యొక్క విశ్వసనీయతను దెబ్బతీసే దురుద్దేశంతో ఈ పని చేసిందని అన్నారు ఎల్ఐసి షేర్ మార్కెట్‌లో దీర్ఘకాలిక దృష్టితో పెట్టుబడులు పెడుతుందని ఆయన అన్నారు. అదాని కంపెనీ షేర్లలో చేసిన పెట్టుబడులు ఎల్ఐసి బోర్డు నిర్ణయం మేరకే జరిగాయని, ఎవరి ఒత్తిడి లేదని ఎల్ఐసి స్పష్టం చేసిన విషయాన్ని రఘునాథరెడ్డి గుర్తు చేశారు. వాషింగ్టన్ పోస్ట్ యొక్క తాజా నివేదిక దురుద్దేశపూరితంగా కనిపిస్తోందని అన్నారు. అమెరికన్ సంస్థల దుష్ప్రచారానికి మరో ఉదాహరణ కూడా ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. 69 ఏళ్ల ఎల్ఐసి చరిత్రలో సావరిన్ గ్యారెంటీ (ప్రభుత్వ పూచీ) ఉన్నప్పటికీ, దానిని ఉపయోగించుకునే అవసరం ఎప్పుడు కూడా ఎల్ఐసి కి రాలేదని ఆయన గుర్తు చేశారు. ఎల్ఐసి తన ఆవిర్భావం నుంచి పాలసీదారులకు చెల్లింపుల్ని నికరంగా చేస్తూ వస్తోందని ఆయన అన్నారు. కానీ, గతంలో అమెరికాకు చెందిన యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ నివేదిక ఎల్ఐసి కి ప్రత్యేకంగా ఉన్న సావరిన్ గ్యారెంటీ (ప్రభుత్వ పూచి) పై తప్పుడు ఆరోపణలు చేసిందని ఆయన గుర్తు చేశారు.

## శిల్పారామంలో విజిలెన్స్ వారోత్సవాల సాంస్కృతిక వేడుకలు

కడప, రిమ్స్ మేజర్ న్యూస్: కడప శిల్పారామంలో ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.సాంస్కృతిక కళావేదికపై విద్యుత్ విజిలెన్స్ ప్రాధాన్యత, అవినీతి నిర్మూలన, విద్యుత్ రంగంలో పారదర్శకత వంటి అంశాలపై బుర్రకథలు, జానపద నృత్యరూపకాలు ప్రదర్శించగా, ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పవర్ గ్రిడ్ విజిలెన్స్ అధికారి (డీ.జీ.యం) హరి వెంకట రమణ మాట్లాడుతూ ం "ప్రతి పౌరుడు నిజాయితీ, పారదర్శకత, నైతిక విలువలను పాటించడం ద్వారా మాత్రమే అవినీతి రహిత సమాజం నిర్మాణం సాధ్యమవుతుంది. విజిలెన్స్ అనేది కేవలం వారోత్సవం కాదు, మన జీవిత విధానంగా మలచుకోవాలి" అని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ విజిలెన్స్ సిబ్బంది, శిల్పారామం పరిపాలన



అధికారి ఎస్. కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో సమన్వయం చేశారు.

# 34 వేల కోట్ల రూపాయలు అదానీకి కట్టబెట్టి ఆలోచన ఉపసంహరించుకోవాలి

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఎల్ఐసి చెందిన కోట్లాదిమంది ప్రజల పాలసీ డబ్బులు 34 కోట్ల రూపాయలను ఆదానికి కట్టబెట్టాలనే ఆలోచనను మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మనోహర్, శ్రీనివాస్ ల రెడ్డి జిల్లా కోశాధికారి లక్ష్మీదేవిలు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈరోజు పత్రికల్లో వచ్చినట్టు ఎల్ఐసి కి చెందిన కోట్లాదిమంది పాలసీదారుల 34 కోట్ల రూపాయలను ఆదానికి కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంటే సిఐటియు తీవ్రంగా ప్రజా ఉద్యమాన్ని చేపట్టి అడ్డుకుంటుందని హెచ్చరించారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు నుండి కార్పొరేట్లకు సేవ చేయడమే పనిగా పెట్టుకుని అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కార్పొరేట్లకు కట్టబెడుతుందని విమర్శించారు. కేవలం 500 కోట్ల ప్రభుత్వ పెట్టుబడితో మొదలైన ఎల్ఐసి నేడు దేశంలోనే ప్రపంచవ్యాప్తంగా కూడా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజల నమ్మకాన్ని చురగొని వేల కోట్ల రూపాయలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డివిడెంట్ల రూపంలో ఇస్తూ లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న పెద్ద సంస్థ అని తెలిపారు. ఆ సంస్థను నీరు కార్చడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని తెలిపారు. ఎల్ఐసి కి చెందిన 34 వేల కోట్లను ఆదానికి కట్టబెట్టి ఆలోచనను ఉపసంహరించుకొని, హెడేన్ బర్గ్ రిపోర్ట్ ప్రకారం ఆదాని అక్రమాలపై విచారణ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# నేడు శివాలయం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మ కర్తల మండలి ప్రమాణ స్వీకారం నేడు స్థానిక శివాలయంలో జరగనుందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి జె. వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు దేవదాయ శాఖ ఉత్తర్వుల మేరకు వంగల నారాయణరెడ్డి, అవ్వారు చిన్న వెంకటరమణ, లక్ష్మీదేవి, వి. సుభాషిణి, బి మాధవి, కట్టమీది జయవర్ధన్ రెడ్డి, పాలకట్ శంకర్ కుమార్, సోమా తిరుమల నాథ్, ఉట్టి వెంకటలక్ష్మి, దేవరశెట్టి శివ నాగేళ్ల నాగ విక్రాంత్, కేశేపల్లి కాంతమ్మ పాలకమండలి సభ్యులు గా, ఎక్స్ ఆఫీషియో మెంబర్ గా తరిమెల మహేశ్వర శర్మ నేడు కార్తీక మొదటి సోమవారం పదవి ప్రమాణస్వీకారం, తరువాత చైర్మన్ ఎన్నిక తన చేతుల మీదుగా నిర్వహించబడునని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు.

# ప్రవీణ్ పట్ల అధిష్టానంలో టిడిపి శ్రేణులలో నమ్మకం లేదు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు టిడిపి మాజీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పట్ల అధిష్టానం లో టిడిపి శ్రేణులలో నమ్మకం లేదు అని పట్టణ వైసీపీ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక దొరసాని పల్లెలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ రెడ్డిది బేస్ లెస్ వాయిస్ అని, అతని మాట అంటే టిడిపి అధిష్టానానికి, ప్రొద్దుటూరు టిడిపి శ్రేణులకు, ప్రజలకు కూడా విశ్వాసం లేదని, అందుకే ఆయన గతంలో ఎమ్మెల్యే టికెట్ కోల్పోయారని, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి కార్పోరేషన్ ఛైర్మన్ పదవి దక్కలేదని, చివరికి ప్రొద్దుటూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని కూడా అడ్డుకోలేక పోయారని విమర్శించారు. గతంలో గోవా గవర్నర్ గా టిడిపి సీనియర్ నాయకులు అశోక్ గజపతి రాజు నియమితులైన సమయంలో టిడిపి నుండి కేంద్రంలో మంత్రులుగా నియమితులైన అభినందించని ప్రవీణ్ కేవలం అశోక్ గజపతి రాజును ప్రత్యేకంగా అభినందించేందుకు కారణం గోవాలో వారి కాసినో వ్యాపారాలకు ఇబ్బంది లేకుండా వుండాలని అని వివరించారు. గతంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తాను వరదరాజులరెడ్డి ఎన్నటికి రాజకీయ ప్రత్యర్థులమే అన్నారని, మహర్షి స్కూల్ విషయంలో వారి మధ్య చీకటి ఒప్పందం వుంటే ఏ విధంగా అధికారంలో వుంటే ఆ భూముల రిజిస్ట్రేషన్ ఆపడం, ప్రతిపక్షంలో ఆ భూములను ప్రజలను కొన రాదని చెబుతారని ప్రశ్నించారు. అదేవిధంగా తాము ఈ విషయమై ఫిల్ వేశామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎగ్జిబిషన్ విషయంలో తాము ప్రతిపక్ష పాత్ర, మున్సిపల్ కౌన్సిల్ విధి సమర్థవంతంగా నిర్వహించామని, ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మిదేవి పేరు మీద హైకోర్టులో పిటిషన్ వేసి ఎగ్జిబిషన్ ద్వారా మున్సిపాలిటీ కి రావాల్సిన ఆదాయం పై పోరాడి దాదాపు 1.36 కోట్ల రూపాయలు చెల్లించేలా చేశామని, అధిక ధరలకు నిర్వహణ పై కూడా విచారణ జరుగుతోందని తెలిపారు. ఇకనైనా ఇటువంటి చవకబారు విమర్శలు మాని వచ్చే మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ టికెట్ ఐనా ప్రవీణ్ సాధించాలని సూచించారు.

# తనకు అధికారం, టిడిపి నాయకులకు ధనార్జన ఇవే చంద్రబాబు ధ్యేయం

## వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** తనకు అధికారం, టిడిపి నాయకులకు ధనార్జన ఇవే చంద్రబాబు ధ్యేయమని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం స్థానిక దొరసానిపల్లెలోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు పట్టదని, కేవలం తనకు అధికారం, టిడిపి నాయకులకు ధనార్జన ఇవే చంద్రబాబు ధ్యేయం అని విమర్శించారు. ఈ నెల 24వ తేదీ శుక్రవారం తెల్లవారు జామున బెంగుళూరు - హైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగిన బస్సు ప్రమాదం ముమ్మాటికి కూటమి ప్రభుత్వ హత్య అని ఆరోపించారు. ఇందులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందని ఆరోపించారు. ఈ కేసులో ఏ1 ముఖ్యమంత్రి చంద్రబాబు, ఏ2 ఎక్సైజ్ శాఖ మంత్రి, ఏ3 జాతీయ రహదారి పై బెల్ట్ షాపు నిర్వాహకుడు, ఏ4 ఎక్సైజ్ అధికారులు, ఏ5 రవాణా శాఖ అధికారులు, ఏ6 ప్రవేట్ ట్రావెల్స్ యజమాని, ఏ7 బస్సు డ్రైవర్, ఏ8 బైకర్ అని వివరించారు. టిడిపి నాయకుల ధనార్జన కు సహకరించేందుకు బెల్ట్ షాపు లు ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇచ్చిన అధికారులు, జాతీయ రహదారి పై సమయపాలన లేకుండా బెల్ట్ షాపు నిర్వాహిస్తే నియంత్రణ లేని ఎక్సైజ్ మంత్రి, ఫిట్నెస్ లేని బస్సును రవాణా కు అనుమతించిన అధికారులు, వీరందరినీ అజమాయిషీ చేయలేని ముఖ్యమంత్రి వీరంతా ఈ ఘటనలో బైకర్ తో పాటు ముద్దాయిలే అన్నారు. ఇంకా ప్రతి రోజు కంటికి కనిపించని ఈ మద్యం హత్యలు మరెన్నో జరుగుతున్నాయని వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో ఏటీఎం అంటే ఎనీటైం మద్యం లా పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై డిజిటల్ బుక్ లో పిర్యాదు చేశానని, వైసీపీ అధికారంలోకి రాగానే వీరిని దోషులుగా చేర్చి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# చింతకొమ్మదిన్నె మండలంలో విజయవంతంగా ఉచిత వైద్య శిబిరాలు







**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 25-10-2025 ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు చింతకొమ్మదిన్నె మండలంలోని ఇప్పెంట హరిజనవాడ, రసూల్‌పల్లి హరిజనవాడ, పబ్బాపురం హరిజనవాడ, బుగ్గలపల్లె హరిజనవాడ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మొత్తం నాలుగు గ్రామాల్లో దాదాపు 300 మంది ప్రజలు వైద్య సహాయం పొందారు. ప్రాథమిక వైద్య పరీక్షలతో పాటు దగ్గు, జలుబు, జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి సాధారణ వ్యాధులపై చికిత్సతో పాటు అవసరమైన మందులు పంపిణీ చేశారు. అలాగే డెంగ్యూ, మలేరియా వంటి రక్తపరీక్షలు కూడా నిర్వహించారు. ఈ శిబిరాల్లో ఇప్పెంట గ్రామంలో ఎనిమిది మంది వైద్యులు, బుగ్గలపల్లెలో 14 మంది, రసూల్‌పల్లెలో 10 మంది, పబ్బాపురంలో 12 మంది వైద్యులు మరియు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామస్థులు మాట్లాడుతూ, "ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నెలకోసారి నిర్వహిస్తే మా వంటి గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది" అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రేయష్ (అనస్థీషియా విభాగం) మాట్లాడుతూ, "ఆరోగ్య సేవ అంటే దేశ సేవ. వెనుకబడిన మరియు వనవాసి ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సహాయం అందించడం, అలాగే వైద్య విద్యార్థుల్లో సేవా భావన పెంపొందించడం మా సంస్థ ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవంతి, డాక్టర్ గణేష్, డాక్టర్ వాసవి, డాక్టర్ సుమితి, డాక్టర్ అశోక్, అలాగే పావని, కస్తూరి, నవ్య, దీపిక వంటి వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. శిబిరాల విజయవంతం కోసం స్థానికంగా రసూల్‌పల్లెలో ఓబులేసు గారు, బుగ్గలపల్లెలో కిరణ్ కుమార్ రెడ్డి, ఇప్పెంటలో గంధం సుదర్శన్, పబ్బాపురంలో గంగరాజు గారు సహకరించారు. బుగ్గలపల్లెలో జరిగిన శిబిరంలో ఆర్.ఎస్.ఎస్. సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి, ఎదురూరు బాబు, గూడ ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ గంపల నాగముని, ఎదురూరు వెంకటసుబ్బయ్య, గుడిసె రవి, బిట్టి వెంకటేష్, వి.ఆర్.ఓ లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ ఆగస్త్యేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న కార్తీక మాస ఉత్సవాలకు విచ్చేయాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ని ఆదివారం దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఆలయ కార్వనిర్వాహక అధికారి వెంకటసుబ్బయ్య, అర్చక స్వాములు సతీష్, మహేష్ ఆహ్వానించారు. కార్తిక మాసం నాలుగు సోమవారాల పాటు స్వామి, అమ్మవార్ల కు విశేష పూజలు, నవంబర్ 5 కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలా తోరణం విశేషంగా నిర్వహిస్తున్నామని వారు ఈ సందర్భంగా వివరించారు.

# చెరువులో జారిపడి వ్యక్తి గల్లంతు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం లోని బొడిశెట్టిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన కొండూరు చిన్న పెంచలయ్య అలియాస్ ప్రభాకర్ 59సం. ఆదివారం గ్రామానికి చెందిన తోక నాగమ్మ అనే మహిళా చనిపోవడంతో అంతిమయాత్రకు డప్పు వాయించేందుకు వెళ్లాడు దహన సంస్కారాల అనంతరం కాళ్లు కడుక్కునేందుకు చెరువులోకి దిగుతుండగా జారిపడి గల్లంతయ్యాడు వెంటనే స్థానికులు అట్లూరు ఎస్సై రామకృష్ణ కు సమాచారం అందించడంతో ఆయన తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ సిబ్బంది, గజఈత గాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు రాత్రి చీకటి పడే వరకు గాలించినా ఫలితం లేకపోవడంతో వెను తిరిగి వెల్లారు తిరిగి సోమవారం ఉదయం నుంచి సిబ్బందితో కలిసి గాలింపు చర్యలు చేపడతామని అట్లూరు ఎస్సై రామకృష్ణ తెలిపారు

## కలెక్టర్ కుమారునికి శుభాకాంక్షలు

### హైదరాబాదులో కలెక్టర్ నివాసంలో వధూవరులను కలిసి ఆశీర్వదింపు ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్ : ఇటీవల కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కుమారుని వివాహ వేడుకలు జరిగాయి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదివారం హైదరాబాదులోని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు..

## సంచర్ల పంచాయతీ నాగులకుంట చెరువుకు మరమ్మత్తులు

### మొంథా తుఫాన్ నేపథ్యంలో ముందస్తు చర్యలు రితేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** రాష్ట్రానికి వాతావరణ శాఖ మొంథా తుఫాన్ ముప్పు పొంచి ఉందని హెచ్చరించిన నేపథ్యంలో బద్వేల్ నియోజకవర్గంలో టీడీపీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఆదేశాలతో ఆదివారం నుంచి ప్రభుత్వ అధికారులు తుఫాను ను ఎదుర్కోవడానికి ముందస్తు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా పోరుమామిళ్ల మండలం సంచర్ల పంచాయతీలోని నాగులకుంట చెరువుకు మొంథా తుఫాన్ తో భారీ వరద నీరు చేరితే గండి పడే అవకాశం ఉందని గ్రామస్తులు రితీష్ రెడ్డికి దృష్టికి తీసుక వెళ్ళగా ఆయన వెంటనే అధికారులను ఆదేశించి జెసిబితో చెరువు కట్టకు మరమ్మత్తులు చేసి, తుఫాన్ నేపథ్యంలో భారీ వరద నీరు చేరిన చెరువు చెక్కుచెదరకుండా ఉండేలా పూర్తిస్థాయిలో మట్టితో పూడ్చారు. చెరువుకు మరమ్మత్తులు చేయమని అడిగిన వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయించిన రితీష్ రెడ్డికి సంచర్ల గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## జీవాతువుకు గడియారం పురస్కారం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** యువ కవి పరిమి శ్రీరామనాథ్ రచించిన జీవాతువు కావ్యానికి మహాకవి గడియారం వెంకట శేష శాస్త్రి 44వ సాహిత్య పురస్కారం ప్రదానం చేశారు. ఆదివారం స్థానిక అరబిందో ఇంటిగ్రల్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ పరిమి శ్రీరామనాథ్ చిన్న వయస్సులోనే కావ్యాన్ని రచించడం గొప్ప విషయం అని కొనియాడారు. ఆయన జీవాతువు కావ్యాన్ని ఆకట్టుకునేలా రచించారని అన్నారు. రచయిత కొమ్మిశెట్టి మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రచనా సాహిత్య వేదిక ఉపాధ్యక్షులు జి.వి.శేష శర్మ, అధ్యక్షుడు విహారి, ప్రధాన కార్యదర్శి భూతపూరి గోపాలకృష్ణ శాస్త్రీ, ప్రముఖ కవి ఏ.సి. దస్తగిరి, రచయిత జింకా సుబ్రహ్మణ్యం, మూలే రామమునిరెడ్డి, గజ్జల వెంకటేశ్వర రెడ్డి, సాహిత్యాభిమానులు, గడియారం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కళాభారతి 49వ వార్షికోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక ఎన్జీవో హోంలో ఆదివారం కళాభారతి 49వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక కళాకారులు కళాభిమానులు ప్రొద్దుటూరు జనులు చాలామంది పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవ సందర్భంగా కళాభారతి సభ్యులు ప్రదర్శించిన సీనియర్ సిటిజన్ నాటకంలోని కొన్ని దృశ్యాలు ప్రేక్షకులకు కంటతడి పెట్టించాయి. ఈ కార్యక్రమంలో కళాభారతిలో సీనియర్ నటులకు సన్మానం జరిగింది వారిలో జీవి సుబ్బారెడ్డి, ఏవి సేఖరాచారి, బి సోమశేఖర్, పివి రమణ సన్మానాలు అందుకున్నారు. వీరిని కళాభారతి సంస్థ మరియు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి కూడా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులుగా గజల చంద్రమౌళి మరియు కొత్తపల్లి శీను నడిపించారు. ఈ కార్యక్రమానికి జింక సుబ్రహ్మణ్యం డీకే చదువుల బాబు ఎన్జీవో ప్రెసిడెంట్ రఘురామిరెడ్డి చౌడేశ్వరి ఆర్ట్స్ సంస్థ  సంస్థ అధ్యక్షులు కంభం పామిలేటి పాల్గొని  సంస్థను కోయాడారు. ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీను మాట్లాడుతూ  49 సంవత్సరాలుగా తమ సంస్థ ఆంధ్రప్రదేశ్ లోనే గాక ఇతర రాష్ట్రాలలో సైతం వెయ్యికి పైగా నాటక ప్రదర్శనలు ఇచ్చిందని., భవిష్యత్తులో యువతను కూడా నటులుగా తీర్చిదిద్ది 50వ వార్షికోత్సవం ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ



ఒక సంస్థను 49 సంవత్సరాలు కొనసాగించడం అంటే ఈ ఆధునిక యుగములో అంత సులభం కాదని అయినా కళాభారతి సభ్యులు ఈ ప్రస్థానాన్ని ఇంకా కొనసాగిస్తున్నందుకు వారి అందరిని అభినందిస్తున్నానని, ఈ సంస్థకు ఎటువంటి సహకారమైన అందిస్తానని తెలిపారు.

## ట్రాఫిక్ ఎస్.ఐ యు.జయరాముడు ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై స్పెషల్ డ్రైవ్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝులిపించారు. కర్నూలు  తిరుపతి జాతీయ రహదారిపై టాటా కార్ల షో రూమ్ సమీపంలో ఆదివారం కడప ట్రాఫిక్ ఎస్.ఐ యు.జయరాముడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ జయరాముడు వాహన డ్రైవర్లను హెచ్చరించారు. వాహనాలను నడిపేటప్పుడు మద్యం సేవించకుండా అతివేగంగా వెళ్లకుండా వాహనం నడిపితే గమ్యస్థానాలకు సురక్షితంగా వెళ్తారని అలాంటప్పుడు మీకోసం ఎదురు చూసే కుటుంబకులు కూడా ఆనందంగా ఉంటారని వారికి హితబోధించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ డ్రైవర్ల పై  కేసులు నమోదు చేశారు.

## సబ్సిడీపై బుడ్డ శెనగ పంపిణీకి ప్రారంభమైన రిజిస్ట్రేషన్

కడప ప్రతినిధి – మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన బుడ్డ శెనగ విత్తనాలను రైతులకు సబ్సిడీ పై అందజేసేందుకు కొరకు ఆదివారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని.. జిల్లా వ్యవసాయ అధికారి బి. చంద్రా నాయక్ తెలిపారు. వైస్సార్ కడప జిల్లాకు రబీ సీజన్ లో 37641 క్వింటాల్స్ రాయితీపై రైతులకు పంపిణీ చేయడానికి బుడ్డ శనగ విత్తనాలు కేటాయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా  14 మండలాలలో 95 రైతు సేవా కేంద్రాలలో 5801 మంది రైతులు 5403.6 క్వింటాల్ల శనగ విత్తనాల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కేవలం సోమవారం, మంగళవారం వరకు మాత్రమే జరుగుతుందన్నారు. బుధవారం నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉండదని, కేవలం రైతులకు విత్తనం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులు ఈ విషయాన్ని గమనించి.. ఈ అవకాశం తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## కార్తీక మాసం పురస్కరించుకొని శివాల పల్లె శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చెన్నూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని శివాలపల్లి జింకల వంక ప్రక్కన వెలసిన శ్రీ వీరభద్ర లక్ష్మి నరసింహా స్వామి(ఉరుకుంద వీరన్న స్వామి) ఆలయంలో కార్తీక సోమవారం ప్రత్యేక అభిషేక పూజలు పూల అలంకరణ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పొట్టి పాటి ప్రతాప్ రెడ్డి తెలిపారు. వల్లూరు, చెన్నూరు మండలాల నుంచి పుష్పగిరి,కాశీ విశ్వనాథ ఆలయాన్ని సందర్శించే భక్తులకు ఆలయం వద్ద భక్తులతో తీర్థ ప్రసాదాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దర్శించుకున్న భక్తులకు ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఆయన వివరించారు. కార్తీక మాసంలో పుష్పగిరి సందర్శించే భక్తులతో పాటు కాశీ విశ్వనాథ ఆలయాన్ని సందర్శించే భక్తులు కూడా శ్రీ వీరభద్ర లక్ష్మి నరసింహా స్వామిని దర్శించుకోవాలని కోరారు. భక్తులు ఆలయాన్ని సందర్శించి  కృప కటాక్షం పొందాలని ఆయన కోరారు.

## రైతు సేవ కేంద్రాల ద్వారా రాయితీ విత్తనాలు

### ఏవో శివరామకృష్ణారెడ్డి



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** రబీపంట సాగుకు కావలసిన  సబ్సిడీ శనగ విత్తనాలు రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు అందజేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శివరామ కృష్ణారెడ్డి తెలిపారు క్వింటాల్ పూర్తి ధర 7,800 విత్తన రాయితీ1950 రైతులు రూ5,850 చెల్లించాలన్నారు2-50 ఎకరాలకు మించి ఎన్ని ఎకరాలు భూమి ఉన్నఐదు 20 కేజీల బ్యాగులను అందించడం జరుగుతుందన్నారు శనగ విత్తనాలు కావలసిన రైతులు సమీప రైతు సేవ కేంద్రాల్లో పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ కార్డు ను వెంట తెచ్చుకుని తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

## పార్నపల్లెలో కోటి సంతకాల సేకరణ

### వైస్సార్సీపీ మండలాధ్యక్షుడు బాబురెడ్డి



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని పార్నపల్లె గ్రామానికి చెందిన వైకాపా నాయకులు రాఘవయ్య, సర్పంచ్ బోనాల సుబ్బయ్య, వెంకటపతి, ఆశోక్ , జయకుమార్, బహదూర్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వైసిపి నాయకులు ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ వైసిపి హయాంలో ప్రజా ప్రయోజనార్థం తీసుకువచ్చిన 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందించాలని ఆశయంతో ప్రారంభించడమే కాకుండా 5 కాలేజీలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వచ్చారని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రైతు సంఘము అధ్యక్షుడు సా రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, వెలిదండ్ల,మల్లేశ్వర రెడ్డి,జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు వివేక్, బి ల్ ఏ,నియోజకవర్గ అధ్యక్షుడు చప్పిడి నాగేంద్ర రెడ్డి, పెద్దకుడాల కృష్ణారెడ్డి, అనిల్, చంద్రశేఖర్ రెడ్డి, మండల ఐ టీ, వింగ్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.